మనోహరమైన సుమాసనలను వెదజల్లు
బైకో ప్రొడక్ట్స్ వారి
12 రకముల సెంట్లు
ఉండుము, ఉల్లసిలుము
కలిగింపుము
Mallipalli Sambamurthy
Arundelpet, Guntur-1

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 116

విజయవాడ, శుక్రవారం 27-8-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

కె. వోర్ గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

STATE REGIONAL LIBRARY GUNTUR 30-2-178

తిత్వాల్ రంగంలో మూడు పాకిస్తాన్ చౌకీల ఆక్రమణ

8 మంది శత్రు సైనికులు హతం: ఖైదీలుగా నలుగురి పట్టివేత

యుద్ధవిరమణ రేఖ దాటాలనే పాక్ యత్నం భగ్నం: అధికార ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 26 :

తిత్వాల్ రంగంలోని, పర్వత స్థావరాలపైని మూడు పాక్ చౌకీలను భారత దళాలు ఆక్రమించుకున్నవని, రెండు చౌకీలవద్ద జరిగిన సంఘర్షణలలో ఎనిమిది మంది పాక్ సైనికులు హతులైనారని, నలుగురు పట్టుబడ్డారనీ అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

తిత్వాల్‌రంగంలో పాకిస్తాన్ దళాలు నిన్న గుండ్ల వర్షం కురిపించినవనీ, భారతదళాలు ఎదురు దాడులు జరిపినవనీ ఆయన చెప్పారు.

భారత చౌకీలన్న భ్రమతో, పాక్‌దళాలు తమ చౌకీలలోని రెండింటిపై ఉధృతంగా కాల్పులు జరిపినవని శ్రీనగర్‌లోని అధికార వర్గాలవారు తెలియజేశారని అధికార ప్రతినిధి అన్నారు.

గతరాత్రి భారత భద్రతా దళాలు, గాలింపు కార్యక్రమం జరుపుతూ, పాక్ సాయుధ దుండగుల గుంపుపై మరో దాడి చేసినవనీ, ఈ దాడిలో ఒక పాక్ దుండగుడు మరణించాడనీ, మరొకడు గాయపడ్డాడనీ ఆయన చెప్పారు.

పాక్ దుండగులు, అపారంగా ఆయుధాలు, మందుగుండుసామగ్రి వదిలివేసి, పలాయనం చిత్తగించారన్నారు.

కొందరు పాక్ దుండగులు రాత్రి గస్తీ దళంపై దాడి జరపగా, గస్తీదళం ఎదురుకాల్పులు జరిపిందనీ, దుండగులు అడవులలోనికి పారిపోయారనీ మరొక వార్త తెలియజేస్తున్నది.

ఈ రంగంలోని మార్గాలగుండా పాకిస్తాన్ సైన్యాలు పోరు విరమణ రేఖను దాటేందుకు ప్రయత్నిస్తున్నాయని స్పష్టమైన సమాచారం అందినందువల్లనే, భారత సైన్యాలు రేఖదాటి స్థావరాలను ఆక్రమించుకోవటం జరిగిందన్నారు,

తన దురాక్రమణ కార్యకలాపాలను కప్పిపుచ్చుకునేందుకు, ఈ ప్రాంతంలోని సమితి పరిశీలకుల విధ్యుక్తధర్మ నిర్వహణను పాకిస్తాన్ అవరోధం కలిగించింది రెచ్చిపోవడమే కాకుండా, వారి అతిక్రమణను అరికట్టేముందు జాగ్రత్త చర్యగా, పాక్ మూకలను కుమగొని నిరోధించటానికి పిరైన స్థితిపరులను ఆక్రమించుకోవటం అవసరమని భారత సైన్యం భావించిందనీ, అధికారప్రతినిధి అన్నారు.

తిత్వాల్ రంగంలోని రెండు పర్వత ప్రాంతాలపై ఉన్న మూడు చౌకీలను, భారత దళాలు ఆక్రమించుకున్నవని ఆయన చెప్పారు.

రెండు చౌకీలవద్ద జరిగిన సంఘర్షణలో ఎనిమిదిమంది పాక్ సైనికులు హతులయ్యారనీ, 12 రైఫిళ్ళు, మూడు లేతిక రకం మరతుపాకులు, ఒక రాకెట్ పరికరం పట్టుబడ్డాయనీ ఆయన అన్నారు.

మరొక చౌకీవద్ద జరిగిన సంఘర్షణలో భారత సైన్యాలు ముగ్గురు పాకిస్తానీ సైనికులను, ఒక పటాన్ కూలిని పట్టుకున్నారనీ, నాలుగు 81 మిల్లీమీటర్ల తుపాకులను, నాలుగు 30 బ్రవునింగ్‌లను, ఒక 50 బ్రవునింగును, పెద్దమొత్తంలో మందుగుండుసామగ్రిని స్వాధీనపర్చుకున్నవనీ ఆయన

(మిగతా 5 వ పేజీలో)

కేంద్ర మంత్రివర్గ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 26 : కాశ్మీర్‌లోని తాజా పరిస్థితులను కేంద్ర మంత్రి వర్గం నేడు సమావేశమై పరిశీలించినట్లు తెలుస్తోంది.

ఈ రోజు రాష్ట్రపతిని శ్రీనగర్ వెళ్లివచ్చిన రక్షణ మంత్రి శ్రీ చవాన్ అక్కడి పరిస్థితులను మంత్రి వర్గానికి వివరించారని తెలుస్తోంది.

పంజాబీ సుబా కోసమూ, ఆ సుబా నిశాన ప్రదేశం పూనా గనని ప్రకటించిన సంత్ ఫతేసింగ్ విషయం కూడా నేడు మంత్రివర్గం చర్చించిన యితర ముఖ్యాంశాలలో ఒకటి అని తెలుస్తోంది.



కాశ్మీర్‌లో దురాక్రమణ చేసిన పాకిస్తానీ దుండగీండ్రనుంచి మన సైనికులు పట్టుకున్న ఆయుధాలను పార్లమెంటు సభ్యులు చూడటంకోసం పార్లమెంటు భవనంలో ప్రదర్శించారు

అస్సాం సరిహద్దుల రక్షణచర్యలు

గౌహతి, ఆగస్టు 26 : జమ్ము, కాశ్మీర్ రాష్ట్రసరిహద్దున శీఘ్రపరిణామాల దృష్ట్యా తూర్పుపాకిస్తాన్ నుంచి పౌరులు సాయుధ సైనికుల ఆక్రమప్రవేశాన్ని నిరోధించడానికి అస్సాం ఈశాన్య సరిహద్దులో ప్రత్యేక రక్షణచర్యలు తీసుకోవాలనిఆలోచిస్తున్నట్టు పరిశీలన ప్రణాళికలమంత్రి శ్రీ టి. పి. తిపాటీ వర్గాల చెప్పారు.

శ్రీ తిపాటీ మొన్న పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వానికి ఇప్పుడు సరిహద్దుల పరిస్థితిని గురించి పూర్తిగా తెలుసనని, వివిధచర్యల ఫలితంగా తూర్పుపాకిస్తాన్‌లో పౌరుల ఆక్రమప్రవేశం తగ్గిపోయిందా, కేంద్రంతో సంప్రదించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని అన్నారు.

తూర్పుపాకిస్తాన్, ఇతరవిదేశీ భూభాగాలకు అంటే అతిదేరువులో వున్నందువల్ల ప్రత్యేక రక్షణచర్యలు చాల అవసరమని భావించ బడింది అన్నారు.

"కాశ్మీర్ లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా పరిణమించవచ్చు"

పాక్ చౌకీల ఆక్రమణతో సంతృప్తి చెందే ఆస్కారంలేదని ప్రధాని హెచ్చరిక: దీర్ఘపోరాటానికి దేశం సిద్ధమవాలని ఉద్బోధ

లోక సభలో అవిశ్వాస తీర్మానం ఓటమి

న్యూఢిల్లీ, ఆగస్టు 26

కాశ్మీర్‌లో పరిస్థితి మరింత క్లిష్టంగాను, మరింత ప్రమాదకరంగాను వున్నదని ప్రధాని లాల్ బహాదూర్ శాస్త్రి నేడు లోక్ సభలో ప్రకటించారు

అవిశ్వాస తీర్మానంపై సభలో జరుగుతున్న చర్చలో శ్రీ శాస్త్రి జోక్యం చేసుకొని మాట్లాడుతూ, భారతీయ భద్రతా దళాలు పాకిస్తాన్‌కు చెందిన కొన్ని చౌకీలను ఆక్రమించుకోవటం మా ప్రాణ మను పని తీరిపోయిందనీ సంతృప్తి చెందరాదని హెచ్చరించారు.

ప్రధాని ప్రసంగం తర్వాత అవిశ్వాస తీర్మానాన్ని సభవారు తిరస్కరించారు. తీర్మానానికి అనుకూలంగా 66 వోట్లు, వ్యతిరేకంగా 318 వోట్లు వచ్చాయి.

కాశ్మీర్ సంక్షోభం స్వల్పకాలిక వ్యవహారం కాదని, అది దీర్ఘకాలిక మైనదని శ్రీ శాస్త్రి చెప్పారు. ప్రస్తుత పరిస్థితి ఎదుర్కొనడానికి దేశాన్ని సమర సంసిద్ధ పరచవలసి ఉన్నదని, ఈ సందర్భంలో ఎవరి నుంచి ఎలాంటి సహకారం అందినా సంతోషంగా స్వీకరించగలమని ఆయన అన్నారు.

"ప్రస్తుతం తీవ్రమైన లక్ష్య పరీక్షకు గురి అయిన ఈ ప్రభుత్వం మరింత దేశ సంఘటితంగాను, మరింత పవిత్రంగాను బయటకు వస్తుంది. ఈ ప్రభుత్వం, పాలక పక్షం సకల చర్యలూ తీసుకొంటాయి" అని ఆయన చెప్పారు.

అపార పరిస్థితి గురించి ప్రస్తావిస్తూ, గత ఆరువారాలలోనూ పరిస్థితి తీవ్రాందోళన కలిగించినా, ఇటీవల కురిసిన వర్షాల వల్ల కొంత నెమ్మది ఏర్పడిందని, శ్రీ శాస్త్రి అన్నారు. పెద్ద టోకు వ్యాపారస్తులు, వ్యవసాయదారులనుంచి, వారివద్ద నిలవవున్న సరుకును బైటికి తీయించేందుకు ప్రభుత్వం ప్రస్తుతం ప్రయత్నిస్తున్నదన్నారు.

దిగుమతి చేసుకున్న సరుకులో, క్లిష్ట ప్రాంతాల అవసరాలు తీర్చాని ఉద్దేశ్యిస్తున్నామని ఆయన చెప్పారు.

అపార సమస్యకు, అధికోత్పత్తి చేయటమే తుది పరిష్కారమని, ఇందునిమిత్తం వివిధ పద్దులక్రింద నాలుగవ ప్రణాళికలో 4,387 కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని ప్రధానమంత్రి అన్నారు.

ప్రణాళికలో ప్రభుత్వానికగల విశ్వాసాన్ని ప్రధాని పునరుద్ఘాటించారు. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కొనసాగించటంవల్లనే గత 14 సంవత్సరాలలో జాతీయ ఆదాయాన్ని 69 శాతం హెచ్చించటం సాధ్యమైనదన్నారు. ప్రభుత్వరంగంలోని సంస్థలను సమర్థిస్తూ, కాలక్రమాన అవి మరింత మెరుగు కాగలవన్నారు.

శ్రీ మసానీ చర్చను ముగిస్తూ, ఆర్థిక విధానాలు, అపార పరిస్థితి నెదుర్కోవటం వంటి అత్యవసర సమస్యలను గురించి ప్రధానిగాని, ఆయాశాఖల మంత్రులుగాని సమాధానమివ్వనేదన్నారు.

వ్యాపారుల భరత సంఘం సిఫార్సులను పూర్తిగా ఎందుకు అమోదించలేదో ఆహారమంత్రి వివరించలేదని, శ్రీ మసానీ అన్నారు. సంఘం అధ్యక్ష పదవికి డాక్టర్

(మిగతా 5 వ పేజీలో)

కాశ్మీర్‌లో కొత్త సమితి పరిశీలకుడు

తాత్కాలికంగా గౌటియర్ నియామకం

సమితి (న్యూయార్క్) ఆగస్టు 26 : తాత్కాలికంగా, కాశ్మీర్‌లో సమితి తరఫున ప్రధాన సైనిక పరిశీలకునిగా కెనడాకు చెందిన కర్నల్ జె. హెచ్. జె. గౌటియర్‌ను నియమించారు.

ఇంతవరకు ఆ పదవిలో ఉన్న జెనరల్ నిమ్మో (ఆస్ట్రేలియా)ను కాశ్మీర్‌లోని పరిస్థితులను శ్రీ ఉథాంట్‌కు వివరించేటందుకు ప్రధాన కార్యాలయానికి పిలిపించుకోడం జరిగింది.

తారాసింగ్, ఫతేసింగ్ వర్గాలు ఏకమయ్యే అవకాశం

అమృతసర్, ఆగస్టు 26: పంజాబీ సుబా సమస్యపై సమైక్య కార్యక్రమం గురించి అకాలీదళ్ ప్రత్యర్థివర్గాల నాయకులు నేడు సమావేశమై చర్చించారు.

తమ యత్నాలు కొంతవరకు ఫలప్రదమైనట్లు జథేదార్ సంతోఖసింగ్ ప్రకటించారు. ఈ చర్చలలో సంత్ ఫతేసింగ్ వర్గ ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

సిమెంట్ పై కంట్రోల్ తొలగింపుకు నిర్ణయం

లోక్‌సభలో ప్రధాన మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26 :

ప్రభుత్వానికి అవసరమైన మొత్తం మినహా, సిమెంట్ పై కంట్రోలు తీసివేసేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి యీవార్త లోక్‌సభలో తెలియజేశారు.

యావత్తు పరిపాలనా సరళిని పరిశీలించి మెరుగుపరచేందుకు ఒక ఉన్నతాధికారసంఘాన్ని కూడా నియమించాలని శ్రీ శాస్త్రి తెల్పారు.

అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో జోక్యం చేసుకుంటూ శ్రీ శాస్త్రి పైవిధంగా చెప్పారు.

పరిశ్రమలు, సరఫరాశాఖల మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ యీవార్త రాజ్యసభలో మాట్లాడుతూ, పబ్లిక్‌రంగంలో సిమెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంవల్ల, ప్రైవేట్ రంగానికి యిచ్చే ప్రోత్సాహంవల్ల సిమెంట్ ఉత్పత్తి పెరిగి ప్రస్తుతంవున్న కొరత తీరగలదని అన్నారు.

శ్రీ సింగ్ కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, సిమెంట్ ఉత్పత్తికి పెట్టుబడి పెట్టడంలో ప్రైవేట్‌రంగంవారు వెనుదీస్తున్నారని చెప్పారు. పెట్టుబడులమీద పరిహారంతక్కువగా వుందనే వారనుకు అయన ఖండించారు. ఇతర పరిశ్రమలలోకంటే ఇందులో ప్రతిఫలం చాలా హెచ్చుగా వుందని ఆయన పేర్కొన్నారు.

టారిఫ్ కమీషన్ సూత్రాన్నమరించి సిమెంట్‌ధర నిర్ణయింపబడుతుందని శ్రీ సీతారామ్ జైపూరియాకు మంత్రి తెలియజేశారు. ఆ సూత్రం లోపం బాగా వున్నప్పుడు, ఇప్పుడు బాగాలేదనడంలో కారణం లేదని మంత్రి అన్నారు.

ప్రస్తుతం కోటి 25 లక్షల టన్నుల సరుకు అవసరమని అంచనా వేయగా, ఉత్పత్తి 105 లక్షల టన్నులు మాత్రమే వుందని, శ్రీ ఎం. సి. షా కు మంత్రి సమాధానమిచ్చారు. 11.25 మెట్రిక్ టన్నుల ఉత్పాదకశక్తిగల 38 ఫ్యాక్టరీలు ఇప్పుడు ఉత్పత్తి చేస్తున్నాయి. కొత్తగా ఫ్యాక్టరీలు నిర్మాణకు లైసెన్సులు యివ్వబడినవి. 1967 నాటికిమరింతగానిర్మాణకు అవుతుంది

ప్రస్తుతంవున్న కర్మాగారాలలో గరిష్ఠ ఉత్పాదకశక్తిని వినియోగించుకోవేందుకు పెరిగిన సాధన సంపత్తిని దిగుమతిచేసే ప్రతిపాదనలు పరిశీలనలోవున్నాయని శ్రీ సింగ్ తెల్పారు. స్లాగ్‌సిమెంట్ ఉత్పత్తిచేసే పథకం గురించి కూడా శ్రీ సింగ్ ప్రస్తావించారు. ఈ పథకంకింద సాలీనా 290 వేల టన్నులు ఉత్పత్తిచేసే కర్మాగారం గతజనవరిలోఉత్పత్తి ప్రారంభించినదని కూడా ఆయన చెప్పారు.

సిమెంట్ కర్మాగారాల స్థానపరుల స్థలాలను ఎన్నికచేసే కార్యక్రమంలో సిమెంట్ కార్పొరేషన్ ప్రస్తుతం నిమగ్నమయిందని శ్రీ సింగ్ వివరించారు. మైసూర్, మధ్యప్రదేశ్, యు. పి. ఆంధ్రప్రదేశ్ పంజాబ్, మద్రాసులోనూ మెక్కా రాష్ట్రాలలో నున్నపురాయి నిక్షేపాలు పుష్కలంగా ఆయన పేర్కొన్నారు. ఆ నిక్షేపాలను ప్రస్తుతం అంచనా వేయడం సాధ్యకాదని ఆయన వివరించారు.

సిమెంట్ ఉత్పత్తిని అభివృద్ధి పరచేందుకు శీఘ్రగతిలాంటయిన్ పద్ధతులను అనుసరించడానికి ప్రైవేట్‌రంగం వారిని ప్రోత్సహిస్తున్నట్లు శ్రీ సింగ్ చెప్పారు. ఈ పరిశ్రమలు ప్రస్తుతం 26 శాతం రేటు ఇస్తున్నట్లు, అదనంగా ఉత్పత్తి చేసినవాటికి ప్రత్యేకంగా 25 శాతం రేటు ఇస్తున్నట్లు పరిశ్రమల మంత్రి పేర్కొన్నారు.

తక్కువ ఖర్చు ఉత్పత్తిచేయని విభాగాలను ప్రభుత్వరంగంలోకి తీసుకోవాలని ఒక సభ్యుడు చేసిన సూచనను మంత్రి తిరస్కరించారు.

ఆత్మరక్షణకు ఎదురు దాడి ఉత్తమ విధానం

ప్రజలకు, సైన్యాలకు రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 26 :

గత 15 సంవత్సరాలుగా ఎన్నో విధాలైన ప్రేరణలు ఏర్పడినప్పటికీ పాకిస్తాన్‌తో ముఖాముఖి సంఘర్షణను భారత్ నివారిస్తూ వచ్చింది. అయినప్పటికీ విపత్తు ఏర్పడినప్పుడు మనం ప్రస్తుతం ఉండబాలము అని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి రాత్రి ఉద్ఘాటించారు

"మనం దృఢంగా నిలిచి ఆ విపత్తు నెదుర్కొని, అధిగమించడానికి యత్నించాలి. నేడు మనం అలా చేయడానికే యత్నిస్తున్నాము అని రాష్ట్రపతి జమ్మూ కాశ్మీర్ ప్రజలకు ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. రాష్ట్రపతి నేడు ఉదయం శ్రీనగర్‌కు వెళ్ళి కొందిసేపు అక్కడ గడిపిన సందర్భంగా కాశ్మీర్ ప్రజలకు ఇచ్చిన సందేశాన్ని రికార్డు చేసి ఆకాశవాణి నేటి రాత్రి ప్రసారం చేసింది.

రాష్ట్రపతి తమ సందేశంలో యిలా అన్నారు :

పాక్ విద్రోహులను నిర్బంధించడానికి, దాడి నెదుర్కొనడానికి భారత సైన్యం చేయ గలిగినదంతా చేస్తున్నది. "కొన్ని సందర్భాలలో శత్రువు దాడి జరపడమే ఉత్తమ రక్షణ పద్ధతి. వారు ఆ పని చేయడానికి కూడా యత్నిస్తున్నారు. మన సైన్యం తన కృషిని ద్విగుణీకృతం చేయవలసి ఉన్నది. సైన్యం నవచైతన్యవంతమై సంఘటితమై, మహోజ్వలమైన మన సంప్రదాయాలను జీవితికి తెచ్చుకొని దృఢంగా నిలవవలసి ఉన్నది.

"మిత్రులారా నేను ఇక్కడికి వచ్చి జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వము ప్రజలు ఈ పిలుపుకు పరిస్థితిలో సంఘటితంగా నిలవినందుకు అభినందనలు తెలుప గలుగుతున్నందుకు హర్షిస్తున్నాను. ఎన్నో ప్రలోభాలు కలిగినా, ప్రేరణలు ఏర్పడినా జమ్మూ కాశ్మీర్ ప్రజలు సంఘటితంగా నిలవారు.

మన సైన్యం భారత సైన్యపు మహోజ్వల సంప్రదాయాలకు అనుగుణంగా పరాక్రమం ప్రదర్శించింది. భారత సైన్యం మహోజ్వల సంప్రదాయాలను గతంలో నెరుకొల్పుకొన్నది. ఇప్పుడు ఇక్కడ కూడా వీరోచితమైన సంప్రదాయాల సరళిలోనే ధైర్య స్థైర్యాలతో నిలిచి పాక్ విద్రోహులను నిర్బంధించడానికి, దాడి నెదుర్కొనడానికి మహోత్తమంగా కృషి చేస్తున్నారు.

కొన్ని సందర్భాలలో ఎదురు దాడి జరపడమే ఉత్తమ రక్షణ విధానం. అలా చేయడానికి కూడా మన సైన్యం యత్నిస్తున్నది. ఈ విషయాలన్నిటిని వ్యవస్థగా పరిగణించడం జరగక పోవటమే మన దృఢ విశ్వాసం. అందుచేత ఏ సమయంలో ఎట్టి దాడినైనా ఎదుర్కొనడానికి మనం సంసిద్ధంగా ఉండాలి. ఎట్టి పరిణామాలకు సమం విస్మయం చకితులం కారాదు.

మన సైన్యం కృషిని ద్విగుణీకృతం చేయవలసి ఉన్నది. నవచైతన్య వికసితమై సంఘటితమై, మహోజ్వలమైన సంప్రదాయాలకు అనుగుణంగా లక్ష్యంలోనూ నిలవ

(మిగతా 5 వ పేజీలో)

హనోయ్‌పై బాంబుల దాడి విరమణకు అమెరికా షరతు

లండన్, ఆగస్టు 26 : దక్షిణ వియత్నాంలో తమ సైనిక చర్యలను ఉపసమింపజేయడానికి కమ్యూనిస్టులు సంసిద్ధులను వ్యక్తపరిస్తే ఉత్తర వియత్నాంపై బాంబులదాడిని తాము నిలిపివేయవచ్చునని అమెరికా బ్రిటన్‌కు తెలియ జేసింది.

బ్రిటిష్ ప్రభుత్వం వియత్నాం శాంతి కృషిపై అధికారరీత్యా ప్రచురించిన శ్వేత పత్రంలో ఈ విషయాన్ని వెల్లడించటం జరిగింది.

ఆగస్టు 8 వ తేదీన అమెరికా బ్రిటన్‌కు వ్రాసిన లేఖలోని అంశాలను ప్రధానంగా వెల్లడించింది.

ఇండో చైనాపై 1954 జెనీవా మహాసభ సమాధ్యక్షుడైనందుకు బ్రిటన్ చేసిన అభ్యర్థనను పురస్కరించుకుని వియత్నాంలో తమ విధానాన్ని వివరిస్తూ అమెరికా ఈ సందేశం పంపింది.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, ఆగస్టు 26

ప్రారంభం ధర	29.76
ముగింపు ధర	29.75

ప్రెస్ కౌన్సిల్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 26 :

దేశంలో పత్రికల స్వేచ్ఛను పరిరక్షించటానికి, వార్తాపత్రికల ప్రమాణాలను మెరుగుపరచటానికి ఒక ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటుచేసే విషయానికి సంబంధించిన బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది.

కేంద్ర సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ పి. ఆర్. పట్టాభిరామన్ ప్రతిపాదించిన కొన్ని సవరణలను కూడా సభ ఆమోదించింది.

ఇందులో ఒక సవరణ, దేశంలోని వార్తా పత్రికలు, వార్తా సంస్థలు విదేశీ సంస్థల నుంచి పొందిన సహకారాన్ని గురించి కౌన్సిల్ సమీక్షకు సంబంధించినది.

ఈ సవరణ ప్రకారం, విదేశ సహకారం పొందిన వార్తా సంస్థలు, పత్రికలలో కేంద్ర ప్రభుత్వం తెలియ జేసిన వాటి విషయాన్నే కౌన్సిల్ పరిశీలిస్తుంది.

ఈ బిల్లు పత్రికా రచయితలకు మరింత విజయమని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

విద్యుచ్ఛక్తి, పి.డబ్ల్యు.డి., వాటర్ వర్క్స్ కార్మికుల సమ్మె వాయిదా

కాశ్మీర్ పరిస్థితి దృష్ట్యా నాయకుల నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 26:

విద్యుచ్ఛక్తి, వాటర్ వర్క్స్, పి. డబ్ల్యూ. డి. కార్మికులు, తాము తలపెట్టిన సమ్మెను కాశ్మీర్ సరిహద్దులలో కలిగిన తీవ్ర పరిణామాల దృష్ట్యా వాయిదా వేసుకున్నారు.

దేశ సమగ్రత, సమైక్యతలకు పాకిస్తాన్ నుంచి ముప్పు ఎదురౌతుందని ముప్పున్న ప్రస్తుత తరుణంలో తమ కోరికల విషయమై పత్తిడి తెచ్చేందుకు సమ్మెకు పాల్పడటం తగదని సమ్మెదారుల నాయకులు భావించారు. సరిహద్దులలో పరిస్థితి ఉపశమించే వరకు సమ్మెను వాయిదా వేయాలని వారు నిర్ణయించారు.

ఇదివరలో జరిగిన నిర్ణయం ప్రకారం ఆగస్టు 27 న సమ్మె ప్రారంభం కావలసి వుంది.

సమ్మె నిర్వహణ సంఘం ఈ నిర్ణయం ఇక్కడ సమావేశమై కాశ్మీర్ సరిహద్దులలో ఏర్పడిన ముప్పు దృష్ట్యా సమ్మె వాయిదా వేస్తూ తీర్మానించింది.

నిన్న బుధవారం నాటినుంచి కాశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితి దృష్ట్యాను, మరికొన్ని పరిణామాలు సంభవించే ముప్పు కనిపిస్తున్నందువల్లను రేపు ప్రారంభించాని ఇదివరలో తలపెట్టిన సార్వత్రిక సమ్మెను వాయిదా వేయాలని సమ్మె నిర్వహణ సంఘం భావిస్తోందని ఈ తీర్మానం పేర్కొన్నది.

సరిహద్దులలో ప్రస్తుతం వెంకోనెడన్న ఉద్రిక్తత ఉపశమించేవరకూ సమ్మెను వాయిదా వేయాలని సంఘం తీర్మానించిందని కూడా వివరించింది.

ఎలాంటి చివరింపు లను సమకు చేయకుండా సమ్మె చేయాలను కుంటున్న కార్మికుల స్థిరసంకల్పాన్ని, శ్రమ నిర్వియాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని, వారికోరికలను మన్నించగలదని సమ్మెనిర్వహణ సంఘం ఆశించింది.

సమ్మెలో పాల్గొని త్యాగాలు చేయడానికి

(మిగతా 5 వ పేజీలో)

* * క్రీడారంగం * *

జనవరిలో క్రీడా వ్యవహారాల మహాసభ

ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి అధ్యక్షుని పకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 25: వచ్చే జనవరిలో హైదరాబాద్‌లో క్రీడా వ్యవహారాల మహాసభ జరుగగలదని ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ శాఖా మంత్రి, రాష్ట్ర క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు. క్రీడా మండలి క్రీడోత్సవాలు కూడా అదే సమయంలో జరుగగలవని ఆయన తెలిపారు.

సైనిక సమాచార పత్రిక ఉపసంపాదకుడు, ఆంధ్ర ప్రదేశ్ క్రీడామండలి సభ్యుడు శ్రీ కె. వి. గోపాలరత్నం తన గౌరవార్థం చేసిన విందులో శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ, రాష్ట్రంలో ఆటగాండ్రను, ఆటలను ప్రోత్సహించడానికి క్రీడామండలి శాయశక్తులా కృషిచేస్తున్నదన్నారు. ప్రతిజిల్లా ముఖ్యపట్టణంలో స్టేడియంను నిర్మించే బాధ్యతను మండలి చేబట్టినదని ఇందుకు సంబంధించిన పని పూర్తి అవుతున్నదని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలోని కొందరు ఉపమంత్రులు, పాత్రికేయులు ఈ విందుకు హాజరైనారు.

దక్షిణ వియత్నాంపై భారత్ విజయం

కౌలాలంపూర్, ఆగస్టు 26: మెర్డేకా ఫుట్‌బాల్ పోటీలో 'ఏ' గ్రూపులో భారత్ జట్టు నిన్న దక్షిణ వియత్నాంను 2—0 గోలులతో వోడించింది.

అదే గ్రూపుకు చెందిన మరొక పోటీలో దక్షిణ కొరియా జట్టు హాంగ్‌కాంగ్‌ను 1—0 గోలుతో వోడించి, ఫైనల్స్‌లో గ్రూపు 'బి' విజేతలైన ఫార్మోజాతో పోటీ చేసే అర్హతను సంపాదించుకొన్నది.

టాంజానియా టెన్నిస్ పోటీల ఫలితాలు

దారెస్సలాం, ఆగస్టు 26: టాంజానియా లాన్ టెన్నిస్ పోటీలో భారత్‌కు చెందిన ఎన్. కె. భూపతి మొన్న పురుషుల సింగిల్స్‌లో ఇదివరకటి ఛాంపియన్ యూసఫ్ కరీమ్‌ను 6—2, 4—6, 7—5 గేములతో వోడించి సెమి ఫైనల్స్‌కు చేరుకున్నాడు.

ఈ పోటీలో పాల్గొంటున్న మరిముగ్గురు భారతీయులు (మినోత్రా, బలరామ్, ధవన్) కూడా సెమి ఫైనల్స్‌కు చేరుకున్నారు.

—:o:—

శ్రీ చెరుకూరి వెంకటేశ్వరరావు మృతి

నరసాపురం, ఆగస్టు 24 : స్థానిక మిల్లర్సు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ చెరుకూరి లక్ష్మణరావు తండ్రి మాజీ అధ్యక్షుడు అయిన శ్రీ చెరుకూరి వెంకటేశ్వరరావు నిన్న ఉదయం వారి స్వగృహంలో పక్షవాత వ్యాధితో బాధపడుతున్నారు. 56 సం. వయస్సు. ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు. (స్వ.వి.)

ప్రకటన

గుంటూరు జిల్లా పత్తెనపల్లి తాలూకా బోడపాడు గ్రామము వట్టె శీతారెడ్డి కుమార్తె వెంకట సూర్యప్రకాశిరెడ్డి దుర్వ్యసనములకు లోనగుటవలన యితనికి ఎవరు అప్పుయిచ్చినను వట్టె శీతారెడ్డిగారిపేరులో వున్న భూములు వగైరా అమ్ములుపై ఎట్టి తనఖాలు విక్రయములు జరిగినను అవిచెల్లనేరవు. అట్లు జరిగినచో నష్టములకు వారే బాధ్యులు. యిదుమూలముగా అందరికి తెలియచేయడమయినది.

ఇట్లు, వట్టె శీతారెడ్డి భార్య నరసమ్మ

ప్రింటింగ్ మెషినరీ

ప్రెస్ సంబంధమైన రూలింగ్ మెషిన్లు, టైపురైటర్లు మొదలైనవి తయారు చేయువారు ఎస్. సి. ఎస్. వాసన్ (ట్రేడ్), 44, కాలాతియప్ప ముదలిపీధి, మద్రాస్—7, పి. బి. నెం: 489 ఫోన్: 33753.

హైదరాబాద్, వరంగల్, ఏలూరు, కాకినాడ, విశాఖపట్నం, రాజమండ్రి, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు—ప్రజలు పిలువు వినుపరించి

పర్యటన కార్యక్రమము



మీ జబ్బులకన్నింటికి

కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశేర్మ

వైద్య వాచస్పతిని సంప్రదించండి.

హైదరాబాద్ : 1 సెప్టెంబర్ (సా. 4.00 నుండి రా. 7.30), 2 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.30) తాజ మహల్ హోటల్, కింగ్‌కోటిరోడ్, ఫోన్ : 35591.

వరంగల్ : 3 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 4.00) హోటల్ నటరాజ, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, స్టేషన్‌రోడ్, ఫోన్:262

ఏలూరు : 4 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 4.00) వసంతమహల్ లాడ్జి, ఫోన్ : 90—ఎ.

కాకినాడ : 5 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00) హోదరన్‌కేఫ్‌లాడ్జి, పల్లి ఛాయ్‌వీధి, ఫోన్: 261

విశాఖపట్నం : 6 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00 వరకు) హోటల్ ఊటి, డాబాగార్డెన్స్, ఫోన్ : 2331.

రాజమండ్రి : 7 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00) శాంతినివాస్, ఫోన్ : 267.

మచిలీపట్నం : 8 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి మ. 2.00) ఇంద్రభవన్ హోటల్. ఫోన్ : 16.

విజయవాడ : 8 సెప్టెంబర్ (సా. 4.00 నుండి రా. 7.30), 9 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.30) వెల్‌కం హోటల్, సుమతిబిల్డింగ్, గాంధీనగర్, ఫోన్ : 286.

గుంటూరు : 10 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00) ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్, ఫోన్ : 181.

నెల్లూరు : 11 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00) హోటల్ అజంతా, ట్రంక్‌రోడ్, ఫోన్ : 100.

క్షణంకూడ ఆలస్యముకాకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.

పై కార్యక్రమము గుర్తుంచుకొని వారి గొప్ప వైద్యసలహాలను పొందండి.

* గుండెజబ్బులు * భగందరము * కీళ్ల నొప్పులు * నరముల దవుర్బల్యము * మూర్ఛ * ఉబ్బసము * జీర్ణశక్తి వ్యాధులు * అతి మూత్రము * మూలవ్యాధులు * విషరక్తములు * శ్వేతకుష్ఠు * సంజీవ్యాధులు. ఇతర రోగములైన అనేక నివారణలకు :

KALPA PHARMACY
NAVARATNA CHOWK
JULLUNDUR CITY
(EAST PUNJAB)

KP NP-12

భారత్, పాకిస్తాన్‌లకు బాటమ్లీ యాత్ర?

లండన్, ఆగస్టు 26: బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ ఆర్థర్ బాటమ్లీ కాశ్మీర్‌లోని ఇటీవల పరిణామాల సందర్భంగా భారత్, పాకిస్తాన్‌లను సందర్శించవచ్చునని ఇక్కడ వదంతులు చెలరేగాయి.

ఈ వదంతులను గురించి కామన్వెల్త్ వ్యవహారాల శాఖ కార్యాలయంలో వాకబు చేయగా, అక్కడి అధికారులు తాము కూడా ఆ వదంతులను విన్నామని, అయితే అవి నిరాధారమని చెప్పారు.

వదంతులలోని నిజానిజాలపట్ల అభిజ్ఞ భారతీయవర్గాలవారు కూడా సందేహాన్ని వ్యక్తం చేశారు. శ్రీ బాటమ్లీ యాత్ర విషయమై తమకు తెలియదని వారు అన్నారు.

ఇక్కడి భారత్ హైకమిషనర్ డాక్టర్ జీవరాజ్ మెహతా శ్రీ బాటమ్లీతో మొన్న సమావేశం కావడంతో ఈ ఊహాగానాలు బయల్దేరి వుంటాయని అనుకొంటున్నారు. కాశ్మీర్‌లోని తాజాపరిణామాలను గురించి సవివరంగా తెలియజేయడంకోసమే శ్రీ మెహతా శ్రీ బాటమ్లీని కలుసుకొన్నారని అధికారవర్గాలవారు చెప్పారు.

సమితి ప్రకటన

న్యూయార్క్, ఆగస్టు 26 : కాశ్మీర్‌లో కొత్తగా జరుగుతున్న పోరాటాన్ని ధ్రువీకరించే వార్తలు ఏ పి తమకు అందలేదని ఐక్యరాజ్యసమితి నిన్న ప్రకటించింది.

చైనాపై బాంబుల వర్షం కురిపించాలి

దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి విద్యార్థుల అభ్యర్థన

సైగాన్, ఆగస్టు 25 : చైనాపై బాంబులవర్షం కురిపించాలని కోరుతూ దక్షిణ వియత్నాం విద్యార్థులు ప్రభుత్వానికి ఒక పత్రం సమర్పించారు.

20000 మంది విద్యార్థులకుప్రాతినిధ్యం వహిస్తున్న 150 మంది విద్యార్థులు అందచేసిన పత్రంలో దక్షిణవియత్నాంలో యుద్ధానికి చైనాయే కారణమని నిందిస్తూ, ఉత్తర వియత్నాంకు చైనా అందచేస్తున్న సహాయాన్ని నిల్పివేయటానికి చైనాపై బాంబులు కురిపించాలని కోరారు.

దక్షిణ వియత్నాంలో అమెరికా సేనలవుండటాన్నిగూడ యీ విద్యార్థులు తీవ్రంగా విమర్శిస్తూ, యింకా యీ సైన్యాలను ఎంతకాలం వుంచదల్చుకొన్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

రాష్ట్రవార్తలు

మరమగ్గాల నిర్వహణ

చేనేత సహకార సంఘాలకు వప్పగించాలని సూచన

తెనాలి, ఆగస్టు 25 : "చేనేత పరిశ్రమ ఆధునిక పద్ధతుల నవలంబించి, మరమగ్గాల స్థానాన్ని ఆక్రమించనట్లయితే, ఆ ఉద్యమం నాశనం కాగలదు. అయితే మరమగ్గాలను చేనేత సహకార సంఘాలకు మాత్రమే వప్పగించాలి" అని శ్రీ ఎ. గోపాలకృష్ణమూర్తి ఇక్కడ ఒక సభలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

తెలంగాణా చేనేత ఉద్యమం నాయకుడు శ్రీ కొండా లక్ష్మణబాపూజీని సన్మానించేందుకు ఈ సభ జరిగింది. శ్రీ గోపాలకృష్ణమూర్తి సభకు అధ్యక్షతవహించారు.

సన్మానసంఘం, ఛుయుపారిశ్రామికవేత్తల తరపున శ్రీ దామర్ల సుబ్బారావు శ్రీ లక్ష్మణ్‌కు స్వాగతపత్రం సమర్పించారు.

శ్రీ కొండా లక్ష్మణబాపూజీ ప్రసంగిస్తూ, చేనేత ఉద్యమం ఏకాకిగా మనజాలదనీ, సమాజ జీవనంలో అంతర్భాగంగానే అభివృద్ధి చెందగలదని అన్నారు. మరమగ్గాలను, చేనేత సహకారరంగంలో మాత్రమే చేపట్టవలసిందని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ చేనేత ఉద్యమం విలీనీకరణ జరగాలని శ్రీ లక్ష్మణ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సాలీనా మరమగ్గాలతో తయారైన 50 కోట్ల రూపాయల విలువగల వస్త్రాలను దిగుమతి చేసుకుంటున్నదని, రాష్ట్రంలో మరమగ్గాలు చేపడితే ఆంధ్ర కార్మికులు ఈ లాభం పొందగలరని శ్రీ ఎ. గోపాలకృష్ణమూర్తి పేర్కొన్నారు.

సర్వశ్రీ శ్రీ ఎన్. ఎ. వహబ్, టి. శ్రీరాములు, ఎం. భగవంతరావు, ఎం. కోటేశ్వరరావు, టి. శ్రీకంఠం గారలు ప్రసంగించారు.

శ్రీ టి. లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు.

రాజాం సమితిలో యువజన సమ్మేళన్

రాజాం, ఆగస్టు 23 : స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున రాజాం పంచాయతీ సమితి సాంఘిక విద్యాశాఖాధ్వర్యమున తే. 13—8—65 తేదీ నుండి 16—8—65 వరకూ యువజన సమ్మేళన కార్యక్రమము నిర్వహించబడినది. సమితిలోని యువజనులకు వాలీబాల్, బాడ్మింటన్, బరువు లెత్తుట, టగ్ ఆఫ్‌వార్ శాస్త్రీయ సంగీతము సరళ సంగీతము, ఏక పాత్రాభినయము, నాటికలు, బుర్రకథలు పోటీలను నిర్వహించినారు. పై పోటీలను బి. డి. వో. శ్రీ యం. వెంకటేశ్వరరావు ప్రారంభించినారు. పోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి ఇందిరా వెంకట్రావుచే బహుమతి ప్రదానము జరుపబడినది. 15వ తేదీన రాజాం జిల్లా మున్సిఫ్ శ్రీ ఆర్. జగన్నాథరావు సభకు అధ్యక్షత వహించారు. సమితి సాంఘిక విద్యాశాఖాధికారి శ్రీ ఎ. పాపుమంతరావు కార్యక్రమములో పాల్గొని జయ ప్రదము చేసిన వారికి కృతజ్ఞతాభి వందనము సమర్పించారు.

పాలకొండలో మున్సిఫ్ మేజిస్ట్రీటు కోర్టు స్థాపన అవశ్యకత

పాలకొండ, ఆగస్టు 24 : మున్సిఫ్ మేజిస్ట్రీటు కోర్టులను తాలూకా ప్రధాన కేంద్రాలలో నెలకొల్పాలనే నిర్ణయానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని మొన్న ఇక్కడ శ్రీ పై. రామకృష్ణారావు అధ్యక్షత జరిగిన పౌర సభలో తీర్మానించారు. ఆ నిర్ణయాన్ని అనుసరించి ప్రతిపాదనలో ఉన్న కోర్టును పాలకొండలోనే ఏర్పాటు చేయాలని, రాజాం సబ్— తాలూకాలో ఏర్పాటు చేయాలని జరుగుతున్న ఒత్తిడికి ప్రభుత్వం లొంగరాదని విజ్ఞప్తి చేశారు. ఇందుకుగాను కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

కన్వీనర్ శ్రీ కె. బాబూరావు వందన సమర్పణ చేశారు.

బందరులో స్కౌట్స్ కెప్టెన్ల శిక్షణ శిబిరం నిర్వహణ

బందరు, ఆగస్టు 24 : కృష్ణా జిల్లా భారత స్కౌట్సు గైడ్సు ఆధ్వర్యంలో గైడ్స్ కెప్టెన్సు శిక్షణ శిబిరం ఈ నెల 13 వరకు నిర్వహింప బడింది. 14వ తేదీ జరిగిన వీడ్కోలు సభకు కుమారి జయలక్ష్మి ముత్రే అధ్యక్షత వహించారు.

ఈ శిబిరంలో శిక్షణ పొందిన యువతుల ప్రదర్శనాలు, విన్యాసాల అనంతరం, నిర్వాహకులు మిస్. డి. యస్. లవ్ వాల, పరీక్షాధికారి శ్రీ పి. వెంకయ్య, కుమారి తంగమ్మాల్ ఉపన్యసించారు. కార్యదర్శి యం. వి. మబ్బారావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

దేవాలయంలో చోరీ

నిందితులకు జైలుశిక్ష విధింపు

ఒంగోలు, ఆగస్టు 25 : ఒంగోలు తాలూకా అద్దంకి గ్రామ సరిహద్దులలో దేవాలయంలో పలుసార్లు దొంగతనం చేసిన నేరానికి బి. యల్లమంద అనే వ్యక్తికి, మరొక ముగ్గుకి మూడు మాసాల వంతున కారాగార శిక్షలు విధిస్తూ స్థానిక రెండవ తరగతి జ్యూడీషియల్ మేజిస్ట్రేటు శ్రీ ఎం. వీరయ్య చౌదరి తీర్పు చెప్పారు. అద్దంకి పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. ఇ. శామ్యూల్ యీ నేరాలు దాఖలు చేశారు. (స్వ. వి.)

తాడేపల్లిగూడెంలో పెచ్చు పెరిగిన చోరీలు

అంతర్రాష్ట్ర దొంగల ముఠా పరేసు

తాడేపల్లిగూడెం, ఆగస్టు 25 : ఇటీవల సుమారు ఒక నెలరోజుల నుంచి యీ పట్టణముకు దొంగలభయము యెక్కువైనది. సాయంత్రంవేళ నుంచి, రాత్రి 10 గంటలరోజున, యీ ప్రాంతానికిచెందని, కొందరు దుండగులు, హఠాత్తుగా యిళ్లలో ప్రవేశించి, ఆడ, మగ వివక్షత లేకుండా, గృహస్థులకు కత్తులుచూపి, బెదరించి వారి వద్ద వున్న వస్తువులను బంగారును ప్రోగు చేసికొని పరారి అగుచున్నారు. ఈ చోరీ దారులు అంతర్రాష్ట్ర నేరస్థులముఠాలకు చెందినవారని తెలియుచున్నది. అర్ధరాత్రి సమయములో, యింటగోడలకు కన్నాలు వేయు పద్ధతియు అవసరం లేకనే, కొనసాగుచున్న యీ క్రౌర్యముకు యువటి గృహస్థులు చాల భీతిచెందుచున్నారు.

స్థానిక పోలీసు అధికారులు, తమ సిబ్బందితో, నేరస్థులను పట్టివేయుటకు తీవ్రకృషి చేయుచున్నారు. అపహరింపబడిన కొన్ని బంగారు వస్తువులను, యితర ఆస్తులను పట్టుకుని, కొందరిని అరెస్టుచేసి, కేసులు రిజిస్టరు చేయుచున్నారు. ఈ నేరస్థులలో కొందరు మద్రాసు రాష్ట్రముకు చెందినవారియు, మద్రాసు రాష్ట్రములోని 372 కేసులలో పరారి ముద్దాయిలను పట్టవలసి వుండగా, యిచట కొందరు దొరికి రనియు, తెలియుచున్నది. ఇటీవల యిచట జరిగిన దొంగతనముల సందర్భమున తంజావూరుజిల్లాకు చెందిన 'కేరవాన్' నేరస్థుల ముఠాతాలూకు యిద్దరు పురుషులను, 8 మంది స్త్రీలను పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. రామచంద్రుడు అరెస్టుచేసి, వారినుంచి కొన్ని ఆభరణములను, బట్టలను స్వాధీనపరచుకున్నారు.

తెనాలి మునిసిపల్ ఎన్నికల సందడి

తెనాలి, ఆగస్టు 24: తెనాలిలో మునిసిపల్ ఎన్నికల సందడి ప్రారంభమైనది. కీ. శే. అలపాటి పార్టీతరపున శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ (గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు) నాయకత్వాన అన్ని వర్గాలలోను అభ్యర్థులను నిలబెట్టి పోటీ చేయించుటకు ప్రయత్నాలు చురుకుగా జరుగుచున్నవి. శాసన సభ్యులు శ్రీ నన్నపనేని వెంకట్రావు నాయకత్వాన పార్టీ అభ్యర్థులతో పోటీ చేయుటకు సన్నద్ధులవుచున్నారు. ఈ క్రింది విధంగా ఎన్నికల కార్యక్రమం జరుగగలదని మునిసిపల్ ఎలక్షనాఫీసర్ శ్రీ యస్. యం మూర్తుజా తెలియజేయుచున్నారు.

ఎన్నిక కార్యక్రమం ప్రచురణ ఆగస్టు 28 వ తేదీ. అభ్యర్థులచే నామినేషన్‌లు దాఖలు చేసే తేదీలు సెప్టెంబర్ 4, 6, 7. పరిశీలన సెప్టెంబర్ 8 వ తేదీ. ఉపసంహరణ 10 వ తేదీ. అప్పీళ్లు లేనిచో నికరజాబితా ప్రచురణ 11 వతేదీ. అప్పీళ్లు ఉన్నచో నికర జాబితాల ప్రచురణ 15 వ తేదీ. పోలింగ్ 28 వ తేదీ వోట్లు లెక్కింపు సెప్టెంబర్ 29 వ తేదీ.

వృద్ధ వనితల్లో సౌందర్య పోటీ

ల్యూటన్, ఆగస్టు 26 : ఆరోగ్య శాఖవారి కృషిఫలితమో, లేక త్రాగే నీటిలో ఏవైనా ప్రత్యేకత వుందోకాని ఇక్కడ చుట్టుపట్లవున్న వృద్ధులలో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది.

ఇక్కడి 70 సంవత్సరాల వయస్సు పైబడ్డ మహిళలకు సౌందర్యపు పోటీ ఏర్పాటు చేయబడింది. ఈ పోటీలో గెలిచినవారికి ప్రత్యేకంగా తయారుచేసిన టోపీ బహూకరిస్తారు.

వయస్సుపైబడిన పెద్దల సంక్షేమంకోసం ఏర్పాటైన ల్యూటన్ సొసైటీవారిచే ఈ పోటీ ఏర్పాటు చేయబడింది.

వృద్ధుల ఫేస్సు ప్రదర్శనం, తోటల పెంపకంలో పోటీలు కూడా ఈ సొసైటీ ఏర్పాటు చేసింది.

గూఢచారి చర్యలే 'జెమినీ-5' లక్ష్యం

అమెరికాపై రష్యా తీవ్ర ఆరోపణ

మాస్కో, ఆగస్టు 25—ఉత్తర వియత్నాం, కమ్యూనిస్టు చైనా, క్యూబాలకు వ్యతిరేకంగా గూఢచారి కార్య కలాపాలు జరిపే నిమిత్తమే "జెమిని—5" రోదసీ నౌకను అమెరికా ప్రయోగించినట్లు సోవియెట్ యూనియన్ సోవియెట్ రక్షణ శాఖపత్రిక, 'క్రాస్నాయా జెవెజ్దా'(అరుణతార)లో నేడు ఆరోపణ ప్రకటితమైనది.

12 అంతరిక్ష ప్రయోగాలతో కూడిన 'జెమిని' కార్యక్రమం యావత్తూ సైనిక లక్ష్యాల సాధనకు ఉద్దేశించినదేనని ఆ పత్రిక ఆరోపించింది.

"జెమిని—5" మొత్తం 8 రోజులపాటు అంతరిక్ష యాత్ర సాగించే పక్షంలో ఉత్తరవియత్నాం మీదుగా 16 సార్లు వెడుతుందనీ చైనా మీదుగా 40 సార్లు, క్యూబా మీదుగా 11 సార్లు పయనిస్తుందనీ ఆ పత్రిక పేర్కొన్నది.

"జెమిని—5"లో దూరదర్శనులు అమర్చిన కెమెరాలున్నాయనీ, భవిష్యత్తులో అంతరిక్షంలోని ఉపగ్రహాలను పరీక్షించి, వాటి పరికరాలను అవసరమైతే ధ్వంసం చేయడమే, ఈ ప్రయోగాల ద్వారా అమెరికా సాధించ తలపెట్టిన లక్ష్యమని ఆ పత్రిక పేర్కొన్నది.

—:o:—

వివాహం

విజయవాడ, ఆగస్టు 25: మహబూబ్ నగర్ డి. ఎస్. పి. శ్రీ అల్లూరి వెంకటేశ్వరరావు తమ జ్యేష్ఠ పుత్రుడు చి. పద్మనాభ రావుకు, విజయవాడ ప్లాంట్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్ శ్రీ సుంకరరామాంజనేయులు గారి పుత్రిక చి. సౌ. ఇందిరను ఇచ్చి నిన్న ఉదయం ఇక్కడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో వైభవంగా వివాహం జరిపారు. పలువురు అధికార అనధికారులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

కెనడాచే భారత్‌కు కోటి డాలర్ల గోధుమ సప్లయి

ఎరువుల సరఫరాకు, పరిశ్రమల అభివృద్ధికికూడా అంగీకరించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 26

భారత్‌కు కొంత పరిమితికి లోబడి ఎరువులను, కోటి డాలర్ల మేరకు గోధుమలను విరాళంగా ఇవ్వడానికి కెనడా అంగీకరించినదని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

12 కోట్ల డాలర్ల కొలంబో ప్రణాళిక విరాళం ఒప్పందంక్రింద ఈ ఎరువుల సప్లయి జరుగుతుంది.

విరాళ ప్రాతిపదికపై ఇనుముతోసంబంధం లేని వస్తువులు కూడా సప్లయి చేయవలసిందిగా కెనడా ప్రభుత్వాన్ని భారత్ ఒత్తిడి చేసింది. అయితే ఈ వస్తువుల సప్లయి చేయడం కెనడాకు కష్టం కాగల సూచనలు కానవస్తున్నవి.

ఇటీవల న్యూఢిల్లీ వచ్చిన కెనడా ప్రభుత్వం సీనియర్ అధికారి భవిష్యత్తులో భారత్ అవసరాలను గురించి, కెనడా చేయగల సహాయాన్ని గురించి ఇక్కడి అధికారులతో మంతనాలు జరిపారు.

తన విదేశీమారక ద్రవ్యం ఇబ్బందుల నెదుర్కొనడానికై, భారత్‌కు ఇదమిత్థంగా ఏ పథకానికి నిర్ణయించని సహాయం ఎక్కువగా అందజేయాలని న్యూఢిల్లీలోని అధికారులు కోరారు.

ప్రయివేటురంగంలోని పారిశ్రామిక పథకాల అభివృద్ధిపట్ల కెనడాకు ఆసక్తి వున్నట్లు ఇక్కడకువచ్చిన అధికారిసూచించారు

కాగితంగుజ్జు ఫ్యాక్టరీ, మరి రెండు ఇతర ఫ్యాక్టరీల స్థాపనకు కెనడానుంచి పెట్టుబడి అందవచ్చునని భావించబడుతున్నది.

ప్రస్తుత సంవత్సరానికి 5 కోట్ల 40 లక్షల డాలర్ల మేరకు భారత్‌కు కెనడా ప్రభుత్వం వాగ్దానం చేసిన సహాయం వినియోగాన్ని గురించి ఇప్పుడు న్యూఢిల్లీ—ఒట్టావాల మధ్య మంతనాలు జరుగుతున్నవి.

పరిపాలనా సంస్కరణలు

ఉన్నతాధికారసంఘం ఏర్పాటుకు ప్రభుత్వ సంకల్పం. శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26: పరిపాలనా సంస్కరణపు గురించి తగు సూచనలు చేయడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని ప్రభుత్వం సంకల్పించినదని ప్రధాని లాల్ బహాదూర్‌శాస్త్రి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

సచివాలయ స్థాయిలోను, జిల్లాస్థాయిలోను పరిపాలనా యంత్రాంగం పని చేయడంలో తగు ఫలితాలను సాధించడంకోసం ఆ సంఘం ఉన్నతాధికారాలను కలిగిఉండవలసి ఉండని ఆయన అన్నారు.

టెలివిజన్ పద్ధతిన చెక్కు నగదు చెల్లింపు

ఓవర్‌సీస్ బ్యాంకు కొత్త పద్ధతికి తాత్కాలిక గవర్నర్ చంద్రారెడ్డి ప్రారంభం

మద్రాస్, ఆగస్టు 25 : ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకువారు చెక్కులు చెల్లించేందుకు ఏర్పాటు చేసిన టెలివిజన్ పద్ధతిని మద్రాస్ తాత్కాలిక గవర్నర్ శ్రీ పి. చంద్రారెడ్డి నేడు ప్రారంభించారు.

భారతదేశంలో ఈ పద్ధతిని బ్యాంకు చెక్కులు చెల్లించడం ఇదే ప్రథమం. సవుంట్ రోడ్‌లోని ఓవర్‌సీస్ బ్యాంకు కేంద్రకార్యాలయంలో ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కొత్తపద్ధతిలో కాతాదారుడు కారు దిగవలసరంలేదు. అంటేకాక పౌరికసెంటర్లలో చెక్కులాలాకు సొమ్ము పుచ్చుకొని హాయిగా వెళ్ళిపోవచ్చు. ఈ సదుపాయాన్ని కార్లలో వచ్చేవారేకాదు; నడిచి వచ్చే వారు సైతం వినియోగించుకోవచ్చు.

కాతాదారు కారువచ్చి కౌంటర్‌దగ్గర కారు నిలువగానే ఒక చిన్నపెట్టె అతని దగ్గరకు వస్తుంది. అతడు చేయవలసిందల్లా చెక్కును పెట్టెలో వేయటం. ఆ చెక్కు నేరుగా కౌంటర్‌లోకి వస్తుంది. కౌంటర్‌లోని వ్యక్తి ఆ చెక్కును తన చేతిక్రిందనేకల టెలివిజన్ కెమెరా కందచేస్తాడు. వెంటనే ఆ చెక్కు బొమ్మ బ్యాంకురోపం లెడ్జర్‌చూచే వ్యక్తి ముందుగల తెరపైనా, వేరొక బ్యాంకు అధికారిముందుగల తెరమీదా పడుతుంది. వారు సంతకాలు, తదితరాలు, గమనించి బటన్ నొక్కగానే కెమెరాలోవున్న చెక్కుపై 'చెల్లించు' అని ముద్రపడుతుంది. ఏదైనా అనుమానంవుంటే బజర్‌వినిపిస్తుంది. చెల్లింపు అనే ముద్రపడగానే చెక్కు నగదు మొత్తాన్ని పెట్టెలోపెట్టి కాతాదారువద్దకు పంపుతారు. కాతాదారుకూ, కాషియర్‌కు మధ్య బులెట్‌ప్రూఫ్‌గ్లాసు వుంది. అటు ఇటూ మాటలు వినిపించటానికి మైక్ ఏర్పాటు చేశారు. ఈ పద్ధతిని ఒక చెక్కు సొమ్ముకావటానికి 20, 25 నిమిషాలకన్నా ఎక్కువ పట్టదు.

ఈ టి. వి. పద్ధతికి కావలసిన యంత్రాలను, పరికరాలూ ఫిలిప్స్ కంపెనీవారు సరఫరా చేశారు.

నేటి ఉదయం ఈ టెలివిజన్ చెల్లింపు పద్ధతికి ప్రారంభోత్సవంచేస్తూ, తాత్కాలిక గవర్నర్ శ్రీ చంద్రారెడ్డి "ఓవర్‌సీస్ బ్యాంకు గతంలో అనేక సదుపాయాలు కలుగచేసింది. ప్రస్తుతి సదుపాయం కాతాదార్లకు చాలా సౌకర్యం కలిగిస్తుంది. కాలాన్ని అదాచేస్తుంది. భారత బ్యాంకింగు చరిత్రలోనే ఇది నూతనాధ్యాయం' అని అన్నారు.

బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఎం. సి. టి. ముత్తయ్య తాత్కాలిక గవర్నర్‌కూ, అహూతులకూ స్వాగతం చెప్పారు.

శ్రీ కె. ఎం. సంజప్ప వందన సమర్పణ చేశారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

శనివారం; ఆగస్టు : 28

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 ఎస్. వెంకటరావు : వీణ 7.45 సుగం సంగీత్ 8.30 విజయవాడవారి 11.45 పాటశాలలకు; మ.12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణభారతి 1.30 చిత్రజగత్ 2.00 సుగం సంగీత్ 2.20 డబుల్ డబుల్ 3.30 బాలానందం; సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.00 పద్యపఠనం 6.15 ప్రాంతీయ వార్తలు 6.30వ్యవసాయిక విషయాలు 7.15 విశేషాలు, 7.30పుస్తకపరీక్ష 7.45నాటిక 8.00పసంగం(హిందీ) 8.10 సుగంసంగీత్ 9.30 అ.భా. సంగీత కార్యక్రమం, 10.05 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -బి

(కడప 265.5 మీ)
(విశాఖపట్నం 322.6మీ)
సా. 6.00 నుండి రా. 9.30 వరకు

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె11.45 ఎస్. వెంకటరావు వీణ; మ. 12.30 ఎవరె 2.01 వీణ 2.10 లలిత సంగీతం 2.30 జయదేవుని 'గీతగోవిందం' 3.30 ఎ వరె; సా. 5.30 ఎ వరె 7.15 ఎ వరె 8.00 నేతి శ్రీరామ శర్మ 9.15 జానపద గేయాలు 9.30 ఎ వరె 11.05 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 సంగీత భజన 7.30 పాంచాలి 8.30 వి. లక్ష్మి; మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.30 వార్తలు—వ్యాఖ్యలు; సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.00 పద్యపఠనము 6.15 ప్రాంతీయ వార్తలు 7.00 పుస్తకపరీక్ష 7.45వయ్యాల తోట 8.00 కల్పిత 8.30 ఢి

ప్రెస్ కౌన్సిల్లో ప్రముఖంగా పత్రికా రచయితలే సభ్యులు

రాజ్యసభలో కేంద్ర ఉపమంత్రి ప్రకటన: బిల్లుకు సర్వత్రా ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 26 : పత్రికా స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించటానికీ, పత్రికలస్థాయి పెంచటానికీ ప్రెస్‌కౌన్సిల్ ఏర్పాటుచేయ బడుతున్నదనీ, దీనిలో ప్రముఖంగా పత్రికా రచయితలే సభ్యులుగా వుండగలరనీ, నేడు రాజ్యసభలో రేడియో సమాచారశాఖ ఉప మంత్రి శ్రీ సత్యనారాయణ్ తెలియజేశారు.

ఈ కౌన్సిల్ కార్యకలాపాలను దృష్టిలో పెట్టుకొని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి కౌన్సిల్ అధ్యక్షుని నియమిస్తారు. అయితే యీ విషయంలో పత్రికా రచయితల సంఘాలను ఆయన సంప్రదించాలనే నిబంధన విధించటం సముజిసంకాదని యీ బిల్లుపై రాజ్యసభలో మొదటి నడవంపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ, కేంద్ర ఉపమంత్రి అన్నారు.

నేడు రాజ్యసభలో జరిగిన చర్చలో అన్నివర్గాలవారు యీ బిల్లును బలపర్చారు.

సివిల్ ప్రొసీజర్‌కోడ్ క్రింద యీ బిల్లులో కౌన్సిలుకు యిచ్చిన అధికారాలను ఉపమంత్రి సమర్థిస్తూ, చట్టపరంగా ఏర్పడిన యిటువంటి సంస్థకు సాక్షులను పిలిపించి, విచారించే అధికారం వుండాలని అన్నారు. ఇటువంటి అధికారమే లేకపోతే యీ సంస్థ పనిచేయటమే కష్టమవుతుంది. ఈ బిల్లులో చేసిన నిర్ణయాలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అప్పీలుచేసే అవకాశంవున్నది. పత్రికల వార్తాలను అనుసరించి ప్రభుత్వం ప్రకటనలు యిస్తుంటారు. కేవలం ప్రకటనల ప్రాతిపదికగా మాత్రమే ప్రకటనలు మంజూరు చేయబడుతున్నాయి.

ప్రెస్‌కౌన్సిల్ ఏటేటా మరింత విస్తృతం చేయటం కష్టమని ఉపమంత్రి అన్నారు.

ఈ బిల్లుపై జరిగిన చర్చలో తన నడవంపై కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్త ప్రసంగిస్తూ, పత్రికా రచయితల అధికారాన్ని పెంచివారినే యీ కౌన్సిల్‌లో సభ్యులుగా నియమించాలని అన్నారు.

పత్రికలకు స్వాతంత్ర్యం అంటే ప్రజలకు ఎట్టి వార్తలయినా అందివ్వటానికి వాటికి పూర్తి స్వేచ్ఛ వుండాలని, స్వతంత్రపార్టీకి చెందిన శ్రీ రంగస్వామి అన్నారు. ఈ కౌన్సిల్‌కు యివ్వబడిన న్యాయాధికారాల విషయంలో ఆయన తన వ్యతిరేకత తెలియజేశారు.

అయినప్పటికీ యీ బిల్లును యిప్పటికయినా ప్రవేశపెట్టటం హర్షదాయకమని కాంగ్రెసు సభ్యుడు శ్రీ వైశంపాయన్ అన్నారు.

అధికారం దురుపయోగాన్ని తగినచర్య తీసుకొనేందుకు ప్రెస్‌కౌన్సిల్‌కు అధికారం వుండాలని, ఎస్. ఎస్. పి. కి చెందిన శ్రీ గెరాయిపాలి అన్నారు.

ఈ బిల్లు ఒక శ్రేయోదాయక చట్టమని కాంగ్రెసుకు చెందిన శ్రీ అబిద్ అలీ అన్నారు. కేవలం అధికారులన్నదానికే విరిసిన పత్రికలు ప్రచారం యిస్తారు. పత్రికా స్వాతంత్ర్యాన్ని అణచివేయటానికే దేశరక్షణ నిబంధనలు ఉపయోగిస్తున్నారనే ఆరోపణను ఆయన ఖండిస్తూ, అరాచకాలను ఏ పత్రికా సంపాదకులయినా ప్రేరేపిస్తే, ఆయనపై చర్యతీసుకోవలసిందేనని అన్నారు.

కాంగ్రెసుకుచెందిన మరొక సభ్యుడు శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ ప్రసంగిస్తూ, ప్రెస్ కౌన్సిల్ అధ్యక్షునినియామకంలో ప్రధానన్యాయ మూర్తికి ఎటువంటి నిబంధనలూ వుండ రాదని అన్నారు.

రాష్ట్రంలో విద్యా సమస్యలు

విద్యాశాఖ మంత్రితో శాసన మండలి సభ్యుల చర్చలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : రాష్ట్ర శాసనమండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీయుతులు వి.వి. రాఘవాచారి, ఎన్.టి. వి.వి. కూర్మాచార్యులు, ఎన్. రామకృష్ణయ్య వి.వా.వి. లక్ష్మయ్య, విజయ రామరాజులు గత ఆదివారము విద్యాశాఖ కొత్తమంత్రి శ్రీ ఎ. జగన్నాథరెడ్డిని కలుసుకుని ఆయనతో రాష్ట్రంలో విద్యా సమస్యలు గురించి ఇష్టాగోష్ఠిగా చర్చలు జరిపారు.

ప్రస్తుత విద్యాశాఖను రెండు డైరెక్టరేట్లుగా విభజించే ప్రతిపాదనవల్ల కలిగే దుష్పరిణామాలను గురించి వారు మంత్రికి వివరించారు. ప్రాథమిక, సెకండరీ, విద్య లకు ఒక డైరెక్టరేట్, కళాశాల విద్యకు ఒక డైరెక్టరేట్ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనవల్ల మొత్తం విద్యా వ్యవస్థ తీవ్ర అస్వస్థం కాగలదని, వివిధ స్థాయిలలో సమన్వయానికి చిక్కులను పెంచే అవకాశం ఉందని వారు వివరించారు. ప్రస్తుత శాఖలోనే సమన్వయం సాధించేందుకు మంచి పద్ధతులను, పాఠ్యాంశాలను క్రమగా అవడమే ఉత్తమ మార్గమని వారు చెప్పారు. సాధారణ విద్య నిర్వహణకు ప్రాథమిక స్థాయినుంచి కళాశాల స్థాయి వరకు సమీకృతమైన పద్ధతి అవలంబించ వలసినదిగా విద్యాకమీషన్‌వారు రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇచ్చారని వారు తెల్పారు.

సెకండరీ పాఠశాలలలో పని రోజులను 200 నుంచి 220 రోజులకు, పని గంటలను 100 నుంచి 1200 గంటలకు పెంచిన విషయాన్ని శాసనమండలి సభ్యులు మంత్రితో జరిపిన చర్చలలో లేవనెత్తారు. ఈ చర్య ఉపసంహారానికి వెంటనే ఆదేశాలు జారీచేయవలసినదిగా వారు మంత్రిని కోరారు.

సిలబస్‌లు, గంటలు పెంచడంవల్ల బోధన ప్రమాణాలు దెబ్బతిన్నాయని, గత 12 మాసాలుగా పొందిన అనుభవంవల్ల తేలిందని వారు పేర్కొన్నారు.

మూడవ తరగతినుంచి ఇంగ్లీషు బోధించాలనే నిర్ణయంకూడా ఉపసంహరించుకో వలసినదిగా ఉపాధ్యాయ ప్రతినిధులు విద్యామంత్రిని అర్థించారు.

ఈ నిర్ణయం గత మూడేండ్లలోపు ఆధారంలో విఫలమయినట్లు వారు తెల్పారు.

సమస్యలను అవగాహన చేసుకునేందుకు మంత్రి సానుభూతితో విన్నారు. తాజా సమస్యలను గురించి చర్చించేందుకు సాధ్యమైనంతవరకు తరచు ఉపాధ్యాయ ప్రతినిధులను కలుసుకోవాలనే ఆకాంక్ష వ్యక్తపరిచారు.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ డి. రాజన్న, తెలంగాణా ఎయిడెడ్, ప్రైవేట్ స్కూల్ టీచర్స్ గిల్డ్ అధ్యక్షుడు శ్రీ కె.వి. అయ్యర్ ప్రభృతులు కూడా ఈ సందర్భంలో హాజరయ్యారు.

—:o:—

మంత్రుల పర్యటన

హైదరాబాదు, ఆగస్టు 25 : సహకార శాఖామంత్రి శ్రీకోట రామస్వామి శనివారం 28 న కర్నూలు కాటలో వెడతారు. మరునాడు నల్గొండకెళ్లి, 30 న రాజధానికి తిరిగివస్తారు.

* * *

రాష్ట్ర శాసనమండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య శనివారం సాయంత్రము కారులో విజయవాడ వెడతారు. 29 న అక్కడ కవిసమ్మేళనం విశ్వనాథ సత్యనారాయణ సన్మానసభకు అధ్యక్షతవహిస్తారు. 31 న బందరులో రేవు అభివృద్ధి సంఘ సమావేశంలో పాల్గొంటారు. సెప్టెంబరు 2 న తేదీ రాత్రికి హైదరాబాదు చేరతారు. మరునాడు 3 వ తేదీన కర్నూలు వెడతారు. మరునాడు శ్రీశైలంలో కర్నూలు జిల్లాపరిషత్ అతిథిగృహాన్ని ప్రారంభించి, 6 వ తేదీకి రాజధాని చేరతారు.

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఆగస్టు 26 :

వెండి కిలోగ్రాం	రు. 310—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3—15

వేరుశనగనూనె

మద్రాసు గడ్డంగివద్ద చిల్లరగా 100కిలోగ్రాములు రెడీ గ. 310—00

వేరుశనగకాయలు

లోల్డ 80 కిలోగ్రాములు	
మనీరియర్	
కోడై వటాణి	రు. 120—00

ఆముదం

100 కిలోగ్రాములు

తిరునెల్వేలి	రు. 215—00

కొబ్బరినూనె

క్వీలన్ ఎం. ఎస్.	రు. 80—50
అలోప్	రు. 79—50
రాజా	రు. 79—50

వేరుశెనగపిండి

72 కిలో బస్తా	రు. 35—75

మార్కెట్ సెలవు

హైదరాబాదు, ఆగస్టు 26 : ఈ రోజు "అమావాస్య" అయినందున హైదరాబాదు మార్కెటుకు సెలవు.

సింధు జలాల కమీషన్ సమావేశం:

పాక్ బృందంపట్ల ప్రతీకారానికి భారత్ నిర్ణయం: రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 26 : మేనెల 21 వ తేదీన కరాచీలో జరగవలసిన సింధు నదీజలాల కమీషన్ సమావేశానికి హాజరుకావడానికి భారత్ ప్రతినిధివర్గానికి అనుమతి నిరాకరించ డానికగల కారణంపై, పాకిస్తాన్‌నుంచి సంతృప్తికరమైన సమాధానం రానిపక్షంలో, పాకిస్తాన్ ప్రతినిధివర్గంపట్ల భారత్ అదే విధంగా వ్యవహరించగలదని కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు వెల్లడించారు.

యువాళ లోక్ సభలో శ్రీ యశపాల్ సింగ్, శ్రీ ఎ. ఎస్. విద్యాలంకార్‌ల ప్రశ్నలకు డాక్టర్, కె. ఎల్. రావు సమాధానమిస్తూ పై విధంగా చెప్పారు.

ఈ సందర్భంలో భారత్ ప్రతీకారచర్యలు తీసుకుంటుందా? అని ఈ సభ్యులు ప్రశ్నించారు.

కమీషన్ సమావేశాలు ఒకసారి భారత్‌లోనూ, మరొకసారి పాకిస్తాన్‌లోనూ జరుపుతామని డాక్టర్‌రావు చెప్పారు.

భారత్ ప్రతినిధివర్గం వెళ్లక పోవాలని నిర్ణయించినప్పుడే పాకిస్తాన్ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అయితే ఇంతవరకు ఎట్టి సమాధానం రాలేదని ఆయన వివరించారు.

ఉభయ దేశాల సంయుక్త నిర్వహణ కిందవున్న సింధుజలాల కమీషన్ పదవీకాలం పరిమితి ఎన్నార్లు వుంటుందని శ్రీ డి. సి. శర్మ ప్రశ్నించారు.

మనం పూర్తిగా నీరు పొందే వరకు, 1973 వరకు ఈ కమీషన్ పదవీలో ఉంటుందని డాక్టర్ రావు బదులు చెప్పారు.

పాకిస్తాన్ చర్యగురించి డాక్టర్ రావు వివరాలు యిస్తూ ఏ మార్గం ద్వారానైనా కరాచీ వెళ్లేందుకు భారత్ బృందానికి సక్రమమైన వీసాలు, పాస్ పోర్టులు ఉన్నాయని అన్నారు. ఈ బృంద రహదారి ద్వారా లాహోర్ వెళ్లేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతిని నిరాకరించింది.

సంజీవయ్య ఎన్నికదావా

(4వ పేజీ తరువాయి)

లేకుండా చేయలేమని అన్నారు.

అవినీతి ఆరోపణను విచారించడం ట్రిబ్యునల్ విధ్యుక్త ధర్మం అంటూ యీ విచారణలో శాసనసభ హక్కులలో జోక్యం చేసికొనడం అన్నది లేదనీ, చట్టానికి లోబడి ట్రిబ్యునల్ వ్యవహరిస్తున్నదని అన్నారు.

శ్రీ సంజీవయ్య తరపున న్యాయవాదులు శ్రీయుతులు లక్ష్మయ్య, వెంకట్రామయ్య, శిశుంటర్, వాదించారు. దరఖాస్తుదారు తరఫున శ్రీ కాళోజీ నారాయణరావు, శ్రీ రాజగోపాలరెడ్డి వాదించారు.



భారత్‌పై 56 సార్లు జెమిని ప్రదక్షిణలు

హ్యూస్టన్, టెక్సాస్, ఆగస్టు 25 : అమెరికా వ్యోమనౌక 'జెమిని—5' ఎనిమిదిరోజుల విహారంలో భారత్‌మీదుగా 56 సార్లు భూప్రదక్షిణలు చేస్తున్నది. వ్యోమనౌకను ఆగస్టు 21 వ తేదీన అంతరిక్షంలో ప్రవేశపెట్టారు.

తగు పరిస్థితులను కల్పిస్తే వ్యోమనౌక మామూలు కంటికి కనబడుతుంది. ఉదయ, సాయంసంధ్యలయందు యంత్ర సహాయంతో చూచినప్పుడు వ్యోమనౌక కనబడవచ్చును. దిగువ యివ్వబడిన పట్టికలో మొదటివరుస వ్యోమనౌకయొక్క భూప్రదక్షిణం సంఖ్య, రెండవది ఆ భూప్రదక్షిణ సమయంలో వ్యోమనౌక విహరించే ప్రాంతం, మూడవది వ్యోమనౌకను అంతరిక్షంలో ప్రవేశపెట్టిన అనంతరం ఎన్ని గంటలు ఎన్ని నిమిషాలకు ఆ ప్రాంతంమీదుగా విహరిస్తుందో చూపబడినాయి.

భూప్రదక్షిణ సంఖ్య	విహారప్రాంతం	కాలం
7	కేరళనుండి మద్రాసు వరకు	10 గం 18
12	రాజస్థాన్—ఒరిస్సా	18—12
13	మైసూరు—మద్రాసు	19—49
22	కేరళ—మద్రాసు	34—12
27	రాజస్థాన్—ఒరిస్సా	42—05
28	కేరళ—మద్రాసు	43—43
37	మైసూరు—వ. బెంగాల్	58—03
42	గుజరాత్—ఆంధ్రప్రదేశ్	65—55
57	మహారాష్ట్ర—ఆంధ్ర	89—44
71	రాజస్థాన్—ఒరిస్సా	111—54
72	మైసూరు—మద్రాసు	113—30
81	కేరళ—మద్రాసు	127—47
86	రాజస్థాన్—ఒరిస్సా	135—37
87	మైసూరు—మద్రాసు	151—27
96	కేరళ—మద్రాసు	151—27
101	రాజస్థాన్—ఒరిస్సా	159—16
102	మైసూరు—మద్రాసు	160—53
111	కేరళ—ఆంధ్రప్రదేశ్	175—03
116	గుజరాత్—ఒరిస్సా	182—51

(భారత కాలమానం) కూపర్ న్యూయార్క్‌లో 119 గంటం ఏడు నిమిషాల యాత్ర పూర్తిచేసి 1963 జేమిని వ్యోమనౌక యాత్రికుడు వాలెరీ బైకోవ్‌స్కీ నెలకొల్పిన రికార్డును అధిగమించాడు.

కూపర్ వ్యక్తిగతంగా రికార్డు నెలకొల్పుటే కాకుండా ఇప్పుడు అమెరికన్ వ్యోమ విహారుల జంట ఎనిమిది రోజుల భూప్రదక్షిణంద్వారా అమెరికా రోదసీ విహారంలో కొత్త రికార్డు సృష్టిస్తారు.

కూపర్ కొత్త రికార్డు

హ్యూస్టన్, ఆగస్టు 25 : అమెరికన్ రోదసీ యాత్రికుడు గార్డన్ కూపర్ నేడు ప్రపంచంలో కల్లా సీనియర్ వ్యోమ విహారి అయ్యాడు.

నేడు ఉదయం 8—17 గంటలకు

పంజాబీసుబాను ఆమోదించాలి: మితవాద కమ్యూనిస్టుల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 25: భాషా ప్రాతిపదికపై పంజాబీసుబా ఏర్పాటును ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించాలని మితవాద కమ్యూనిస్టుల ప్రతినిధివర్గం ప్రధాని శ్రీ శాస్త్రిని కోరింది.

నేడు శ్రీ రాజేశ్వరరావు నాయకత్వంలో మితవాద కమ్యూనిస్టు ప్రతినిధి వర్గం ప్రధానిని కలుసుకొని సుబాకై సంత్‌ఫతేసింగ్ చేయదలచిన నిరాహారదీక్షవలన ఉత్పన్నమయ్యే పరిస్థితిని గురించి చర్చలు జరిపారు.

సుబా కోరికను సూత్రప్రాయంగా అంగీకరించి సరియైన సమయంలో దానిని అమలు పర్చాలని వారు ప్రధానికి సూచించారు.

దాని పై సంప్రదింపులకు యింకా అవకాశం ఉన్నదనీ, ఏదో ఒక పరిష్కార మార్గం కనుగొనటం జరుగుతుందని ప్రధాని తమతో చెప్పినట్లు యీ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ రాజేశ్వరరావు తెలియజేశారు.

సంత్‌ఫతేసింగ్‌తో చర్చలకు ఈ ప్రతినిధి వర్గం రేపు అమృత్‌సర్ బయలుదేరుతుంది.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు భూపేష్‌గుప్త, అవతార్‌సింగ్ మంహోత్రా, తేజాసింగ్ స్వతంత్ర సభ్యులుగా ఉన్నారు.

—:::—

సభలు - సమావేశాలు

27, 28 తేదీలలో రైసుమిల్లర్ల హాలులో డెల్టా రైతుల సమస్యల గురించి సదస్సు జరుగుతుంది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. లిమ్మారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

గ్రామీణ విశ్వవిద్యాలయ పరిషత్సావకమిటి అధ్యక్షులు శ్రీ కందుల ఓబులరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

సైనిక ప్రయోజనాలకోసం రోదసీ పరిశోధనాగారం

150 కోట్ల డాలర్ల వ్యయంతో రూపొందిస్తున్నట్టు శ్రీ జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 26 : మానవుని నిర్వహణలోవుండి అంతరిక్షంలో పరిభ్రమించే పరిశోధనాగారం ప్రధానంగా సైనిక ప్రయోజనాలు కలిగివున్నదని అమెరికా అధికారవర్గంవారు నిన్న రాత్రి చెప్పారు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నిన్న సాయంత్రం ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ వచ్చే ఏడాది చివరకు 150 కోట్ల డాలర్ల ఖర్చుతో అంతరిక్ష పరిశోధనాగారాన్ని అభివృద్ధిపరచడం జరుగుతుందన్నారు.

ఈ అంతరిక్ష పరిశోధనాగారం బాంబులను మోసుకొనివెళ్లదు. కాని దీనిలో వుండే వ్యోమగాములు సైనిక సమాచారం అందించే ఉపగ్రహాలు, జలాంతర్గాముల జాడను కనుగొనే ఉపగ్రహాల స్థాపన, మరమ్మతులకు ఉపయోగించే పరికరాలు వెంటతీసుకొని వెడతారు.

రోదసీపరిశోధనల నిమిత్తం ఈ సారి అమెరికా పంపే జెమినీనౌక ప్రయోగాన్ని పరిశీలించడానికి ఒక రష్యన్ శాస్త్రవేత్త నంపవలసిందిగా సోవియట్‌యూనియన్‌కు అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌వేడు సూచించారు.

ఈ రోదసీ పరిశోధనాగారం రోదసీని గురించి మానవునికి నూతన విషయాలు తెలియజేయగలదని, దేశ రక్షణకు ఉపకరించగలదని శ్రీ జాన్సన్ అన్నారు.

తారాసింగ్ పునరాగమనం

అమృతసర్, ఆగస్టు 25: పశ్చిమ పాకిస్తాన్‌లోని పన్కానా సాహెబ్ పుణ్యక్షేత్రం సందర్శించి మాస్టర్ తారాసింగ్ నేటి రాత్రి తిరిగి వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఆయన లాహోరులోని గుర్‌ద్వారాడేరా క్షేత్రానికి వెళ్లి ప్రార్థనలు జరిపారు.

పి. టి. ఐ. విలేఖరితో మాస్టర్ తారాసింగ్ ప్రసంగిస్తూ తమ ఒక రోజు పాక్ పర్యటనలో ఏ రాజకీయ నాయకుడినీ కలుసుకోనలేదని అన్నారు.

మైసూరు దసరా ఉత్సవమునకు
సంపూర్ణ దక్షిణదేశ రామేశ్వర యాత్ర
40 రోజులు
తే 20-9-65 ది తిరుపతినుండి ప్రారంభమగును.
రైలుబస్సు, 2 పూటలు భోజనముతో పరిపూర్ణ సీటు 1కి రూ. 275
తిరుపతి, పుటపర్తి, శ్రీశైలం, గోకర్ణం, పెనుగొండ, బెంగుళూరు, శ్రీరంగం, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, పళని, కుర్తాళం. మొదలగునవి. సీటు 1కి రూ 25పంపిన రిజర్వు చేయబడును. కొద్ది సీట్లు మాత్రమే యున్నవి. త్వరపడుడు.
వివరములకు : టి. వి. కృష్ణారెడ్డి, అర్గనైజరు.
శాంతి ట్రావెల్ సర్వీసు, 143, గోసన్నిధివీధి
తిరుపతి P. O. (చిత్తూరు జిల్లా) A. P.



లైటింగ్ ఏర్పాట్లు చేసుకొనేముందు నాకు ఈ క్రింది సందేహాలు తీరేదెలా?



ఫిలిప్స్ లైటింగ్ సామగ్రి కొనండి మీ సందేహాలన్నీ తీరిపోతాయి

గరిష్ఠ పరిమాణంలో మీకు కాంతి లభించాలంటే లైటింగ్ పరికరాలన్నీ సరిగా పనిచేయాలి. ఫిలిప్స్ లైటింగ్ సామగ్రి ప్రతీది అలా పనిచేసేలాగా అంతర్జాతీయ ప్రమాణాలకు మించిన ప్రమాణంలో తయారుచేయబడింది. లైటింగ్ సామగ్రిని ఉపయోగించే దానినిబట్టే మన్నిక, బాగా పనిచేయటం, ఆధారపడి వుంటుంది. ఫిలిప్స్ పరికరాలకు మామూలు వాడకంలో అవి తట్టుకోవలసిన దానికంటే కఠినమైన పరీక్షకు గురిచేస్తారు. అందువల్లనే ఫిలిప్స్ లైటింగ్ సామగ్రి ఎక్కువకాలం సమర్థంగా తక్కువ ఖర్చుతో పనిచేస్తుంది.

జ్ఞాపకం వుంచుకోండి- మంచి బల్బులు ఉపయోగిస్తేనే గాని మంచి లైటింగ్ సామగ్రి బాగా పనిచేయదు. అందుకనే ఫిలిప్స్ TL/HPL లాంపులు కొనాలని అడగండి. దాని ప్లోరో సెంటు పూత అంతటా సమంగా ఉండేలా సూక్ష్మపరీక్షలు చేయబడ్డాయి. కనుక ఎరకాలం మంచి వెలుతురు నిస్తాయి.

చివరకు మిత్రప్రయోజనానికి
ఫిలిప్స్ కొనండి
PHILIPS



ఫిలిప్స్‌వారి అనేక 'అవుట్‌డోర్' పరికరాల్లో ఇవి కొన్ని



గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద శు॥పాడ్యమి 1965 సం. ఆగస్టు 27 శుక్రవారం శుక్ల పాడ్యమి: రా. 10—3; మఘ: ఉ. 6—50; పుబ్బ తె. 5—14; వర్జ్యం: సా. 2—26 మొదలు 3—56 వరకు.

1965 సం. ఆగస్టు 28 శనివారం శు॥ విదియ: రా. 7—58; ఉత్తర: తె. 4—3; వర్జ్యం: సా. 12—6 మొదలు 1—37 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకుటికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామసం. భాద్రపద శు॥ పాడ్యమి శుక్రవారం

అధిగమనం

—:o:—

భారత భద్రతా దళాలు జమ్మూ, కాశ్మీర్ యుద్ధ విరమణ సరిహద్దులను అధిగమించి ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రవేశించినట్లు రక్షణ మంత్రి లోక్‌సభలో ప్రకటించినప్పుడు ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి "18 సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారిగా గట్టి నిర్ణయం జరిగింది" అన్నారు. శ్రీ శాస్త్రి అన్న ఈ మాట ఆయన ఒక్కని అభిప్రాయాన్నే అభివ్యక్తం చెయ్యటం లేదు. భారత దేశంలో అన్ని వర్గాల వారి, అఖిల పక్షాలవారి అభిప్రాయాన్నీ, ఒప్పుదలను అభివ్యక్తం చేసింది. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంమీద జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యుల ప్రసంగాల్లోకూడా ఈఒప్పుదల, ప్రభుత్వం ఇప్పుడు చేసిన నిర్ణయంవల్ల హర్షం అభివ్యక్తం చేయబడిన పద్ధతిలో దేశం ఈ విషయంలో ఎంతటి ఏకాభిప్రాయంతో వున్నదీ విదితం అవుతున్నది.

ప్రభుత్వం ఇప్పుడు ఈ చర్యను రెండు ప్రయోజనాల కోసం అవలంబించింది. (1) కాశ్మీర్‌పై పాకిస్తాన్ తలపెట్టిన పరోక్షపు దండయాత్రను అరికట్టడం, (2) కాశ్మీర్‌లో ప్రవేశించిన దుండగులు తప్పించుకొని పారిపోకుండా వారి మార్గాలను బంధించడం. ఈ రెండు పనులకు భారత దేశం పూనుకొనని పక్షంలో ఒక్క కాశ్మీర్‌పైనే గాక, తక్కిన మన సరిహద్దులలో కూడా పాక్ ఆగడాలు అధికం అయి ప్రమాదం ఏర్పడిపోయి స్పష్టమౌతుంది. అందుకే ప్రభుత్వం చెప్పినట్టు పట్టి పట్టి ఇప్పుడు ఈ తాము కు దిగవలసి వచ్చింది.

యాలు కొందరు ఇప్పుడు ఈవిధంగా ద్వేషిస్తున్నారు: మన సరిహద్దులను పాకిస్తాన్ తరచు అతిక్రమిస్తూనే వుంది అప్పుడు అటువంటి పనికి దిగని భారత్ దేశప్పుడు ఎందుకు దిగింది? అని. అందుకు సమాధానం చెప్పడం పెద్ద కష్టమైన పని కాదు. పాకిస్తాన్ పూర్వపు అతిక్రమణలకు, ఇప్పుడు కాశ్మీర్‌లో ప్రారంభం చేసిన పరోక్షపు దండయాత్రకు సంబంధం లేదు. పాకిస్తాన్ రూపొందు కాశ్మీర్‌లో పెద్దఎత్తున మనం లగా గు బాధను లేవదీసి దైన్యాన్ నేగాక, అఖిల భారతదేశాన్ని, ప్రపంచంలో అల్లరి కోరులు, అంతరంగికంగా అరాజకపాలు చేయగలమని ఆలోచన చేసింది. ఒక దేశంపట్ల దేశం ఈ విధమైన ఆలోచనతో వ్యవహరించడం సర్వ అంతర్జాతీయ సిద్ధాంతాలకు, ధర్మాలకు విరుద్ధం. అటువంటి సర్వ ధర్మేతరమైన కార్యాన్ని ఒక పొరుగు దేశం మనయందు తలపెట్టినప్పుడు గట్టి సమాధానం ఇవ్వక తప్పదు. ఇవ్వక పోవడం రాజనీతి కాదు. పీకికి తనం అవుతుంది.

కాశ్మీర్ వ్యవహారం ఇంకా సమితిముందు వుండగా పాకిస్తాన్ ఈ పరోక్షపు దండయాత్రకు దిగడంతో, అది ఇప్పుడు విఫలంఅయిపోయినా, ఆచరణలో పెట్టడంతో ఆదేశం సమితి ధర్మ ప్రణాళికను, సమితిలో కుదుర్చుకొన్న ఏర్పాట్లను కూడా భంగపరిచింది. అట్లా భంగపరిచినప్పుడు సమితి ఏమి చెయ్యాలి? ఏమీ చెయ్యలేక పోయింది. సమితి పర్యవేక్షకులు తమ ధర్మాన్ని నిర్వహించలేక పోయినారు. అప్పుడు యుద్ధ విరమణ సరిహద్దు సంగతి ఏమైనట్లు? అందుకే రక్షణ మంత్రి "యుద్ధ విరమణ సరిహద్దు రక్షణ కోసం అవసరమైతే ఆ సరిహద్దును అధిగమించవలసి వస్తుంది" అని ముందుగానే ప్రకటించి వున్నారు. ప్రభుత్వం ఈ చర్యకు ఆ సరిహద్దుల సంరక్షణ ఇంకొక కారణం.

భారత దేశం ఇప్పుడు తీసుకొన్న ఈ చర్య అతిక్రమణ కాని, దురాక్రమణ కాని కాదు. కాశ్మీర్ అన్నది అంతా భారత దేశానిది. అందులో కొంత భాగాన్ని పాకిస్తాన్ 1947 లో ఆ ప్రాంతాలలో ఆక్రమించుకొన్నది. ఆ ఆక్రమిత ప్రాంతం పాకిస్తాన్‌ది కాదు. మనది. అందువల్ల ఇప్పుడు భారత భద్రతా దళాలు యుద్ధ విరమణ సరిహద్దులను అధిగమించినా, భారత దేశ ప్రాంతంలో, మరో దేశం ఆక్రమించుకొన్న మన స్వంత ప్రాంతంలో మాత్రమే ప్రవేశిస్తున్నాయి పాకిస్తాన్ సరిహద్దులను అతిక్రమించడం లేదు. ఆ కారణంచేత ఇక్కడ భారత దేశం అంతర్జాతీయ ధర్మాలను అతిక్రమించినట్లు కూడా కాదు.

ఇప్పుడు పాకిస్తాన్ ఏమి చేస్తుంది? తక్కిన దేశాలు ఎటువంటి వైఖరిని అవలంబిస్తాయి? పాకిస్తాన్ ఇతర దేశాల సహాయాన్ని అభ్యర్థిస్తుందా? లేక బలప్రయోగానికే దిగుతుందా? అని అన్నీ ప్రశ్నలే. ఇనిగాక సమితి ఇప్పుడు ఎట్లా వ్యవహరిస్తుంది? అన్న ప్రశ్నే కూడా వుంది. భారత ప్రభుత్వం ఇప్పుడు ఈ చర్యకు దిగినప్పుడు ఇవి అన్నీ ఆలోచన చెయ్యకుండా దిగివుండదు

కాశ్మీర్ వ్యవహారంలో సమితి ఏమి, పాకిస్తాన్‌ను అనవసరంగా రెచ్చగొట్టుతున్న దేశాలేమి, ఇంగితం కలిగి, ఔచిత్యంతో వ్యవహరించి వున్నా, సమితి పర్యవేక్షకులు తమ ధర్మాన్ని సరిగ్గా నెరవేర్చి వున్నా ఈ పరిస్థితి ఇంతవరకు వచ్చి వుండేది కాదు కాశ్మీర్ వ్యవహారం సమరస మార్గంలో పరిష్కారం కావడానికి కాక, భారత ఖండంలో వుప్రదేశాలు రెచ్చగొట్టడానికి, భారత్-పాకిస్తాన్‌ల మధ్య వైరాన్ని పెంచడానికి కొన్ని రాజ్యాలు వ్యవహరించి వున్నందువల్ల పరిస్థితి ఇట్లా జటిలమై పోయింది తన సరిహద్దుల సంరక్షణకు, పరోక్షపు దండయాత్రల నుండి ఆత్మ రక్షణకు భారత దేశం ఈ చర్యను అవలంబించక తప్పనిదయింది.



ప్రజాస్వామ్యము - సమర్థమైన ప్రణాళికా పద్ధతి-3

డా॥ ఎఫ్. ఏ. మెహతా

ప్రస్తుతమున్న దేశాలలో భారత దేశం వంటి ప్రజాస్వామ్యదేశం ఇంకొకటి లేదు. స్వాతంత్ర్యం ఏమి, స్వేచ్ఛ ఏమి, ప్రజాస్వామ్యం ఏమి, భారత దేశంలో. త్యోతులన్నా వెల్లుతున్నాయి. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఘనకార్యం ఇది. అయితే భారత్‌లో కూడా ఆర్థికాభివృద్ధికి రాజకీయప్రజాస్వామ్యానికి మధ్య ఘర్షణ లేదనడం పడదు. ఆ అనడం వృథా అనడం అవుతుంది. త్వరితగతిని ఆర్థికాభివృద్ధిని సాధించడం అంటూ పెట్టుకున్నప్పుడు ప్రజలలో పోషక తగ్గిపోతుంది. క్షాంతి ఉండదు. అధికారం చేస్తున్న వారిలో తామే సర్వ సమర్థులమన్న అభిప్రాయం వ్యాపిస్తుంది. భారత దేశాన్నే చూద్దాము. రాజ్యాంగం అంటూ ఒకటి వుంది. 14 సంవత్సరాలలో అది 17 సార్లు సవరణలుపొందింది. అమెరికాలోను రాజ్యాంగం ఉంది. 275 సంవత్సరాలలో ఆ రాజ్యాంగం 25 సార్లు మాత్రమే సవరింపబడింది. అమెరికాలో రాజ్యాంగధర్మం వివాద ధోరణికి చెందింది అయివుండవచ్చు. మార్పునుఅమెరికన్‌లు సహించేవాళ్లు కాక పోవచ్చు. ఇది ఒక వైపు. ఇంకో వైపున ఆలోచిస్తే, భారతీయులు అతివాదులయి ఉండవచ్చు, మార్పును అధికంగా వాంఛించే వారు అయివుండవచ్చు.

భారతదేశం ఉన్నదంటే, అక్కడ ఆస్తి కూడ బహు పరిమితులకు, హద్దులకు గురి చేయబడి ఉంది. వ్యక్తి స్వాతంత్ర్యం అనే హక్కు ఉన్నదంటే దానికి యీ ఆస్తి హక్కు వునాది. ఆ హక్కు భారత్‌లో బాగా కుదించబడింది. భూమి సంస్కరణలను చూస్తే యీ విషయం బాగా అర్థం అవుతుంది. భూములను తీసుకున్నప్పుడు పరిహారంఇవ్వడం వుంది. అయితే ఆ పరిహారం విషయంపై కోర్టులకు పోయేందుకు వీలు లేదు. ఆ వ్యవహారం కోర్టులకు అతీతవిషయంగా నిర్ణయించబడింది. ఇది ఏ విధంగాను సమర్థనీయం కాదు. అదే విధంగా పన్నులు. ఈ పన్నుల రేట్లు అధికం గా ఉన్నాయి. వ్యక్తి ఆదాయాల మీద కార్పొరేట్ ఆదాయాల మీద కూడా అంతే. ప్రపంచంఅంతటిలోను అనలేక పోయినా, చాలా దేశాలలోకన్నా యీ రేట్లు హెచ్చు స్థాయిలో ఉన్నట్లు చెప్పవచ్చు. అయితే కార్పొరేట్ పన్నుల విషయంలో మాత్రం కొన్ని రాహితీలు, మినహాయింపులు ఉన్నాయి. అది ఒక వాదం. ఇక ఎస్టేటు సుంకం ఉన్నదంటే దాని భారం చెప్పనలవి కాదు. ఒక్క విషయం చెబితే ఆ సుంకం యొక్క వ్యాప్తి తెలుస్తుంది. అనేక సందర్భాలలో పరిశ్రమలు, కర్మాగారాలు ఉన్నవాళ్లు, పట్టణాలలో ఆస్తులు ఉన్నవాళ్లు, సాక్షాత్తు ఆ కర్మాగారాలను, ఆస్తులను యీ పన్ను క్రింద ప్రభుత్వానికి అప్పగించవలసి ఉంటుంది. దీనితో పోలిస్తే జాతీయీకరణమే సాధువుగా తోస్తుంది. ఎందుచేతనంటే ఇందులో శాసనంతో నిమిత్తం లేదు. పరిహారం అక్కర లేదు. ఆ ఎస్టేటును అట్లా అందిపుచ్చుకోవడం ఒక్కటే వుంది.

భారత దేశంలో ప్రభుత్వ రంగం అభివృద్ధి విపరీతంగా వుంది. ప్రపంచంలో మరియే ఇతర ప్రజాస్వామ్య దేశంలోను అట్లా సాగివుండదు. అదే విధంగా ప్రైవేటురంగంలో కూడా ప్రభుత్వపు పెట్టుబడులు పుష్కలంగానే ఉన్నాయి. భారతదేశంలో తాతా ఐరన్ అండ్ స్టీల్ వర్క్సు ప్రైవేటు రంగంలో చాలా పెద్ద సంస్థ. దానిలో మేనేజిమెంటువారి పెట్టుబడికన్నా ప్రభుత్వం వారి పెట్టుబడే అధికంగా వుంది. ధర్మాదాయ సంస్థ ఉన్నదంటే, అందులో వోటింగు హక్కు ట్రస్టీలకు అధికం ఉండదు. ప్రభుత్వాధికారికి ఉంటుంది.

ఇప్పుడు భారత దేశంలో ప్రభుత్వానికి ఇటువంటి అధికారాలు ఉన్నాయి. ఇన్ని అధికారాలు దేశంలో ఆర్థికాభివృద్ధికి సాధనకు సంబంధించిన యోగక్షేమాల పరిరక్షణ కోసం ఉన్నాయంటున్నారు. ప్రజలక్షేమం కోసం, ఆ క్షేమాన్ని రక్షించడం కోసం ఉన్నాయని కూడా అంటున్నారు. సోషలిస్టు పద్ధతి సమాజస్థాపనకోసం ఉన్నాయి అంటున్నారు. ఇక్కడ ఒక్క విషయం మాత్రం చెప్పుకోవాలి. ఈ అధికారాలను ఇంతవరకు ప్రభుత్వం దుబారా చెయ్యలేదు. ఎంతో జాగ్రత్తతోను, ఎంతో బాధ్యతతోనుమాత్రమే సక్రమత్తగా వాడుతూ వస్తున్నది. అయితే ఎప్పుడూ ఇప్పుడు అధికారంలో ఉన్న వారే ఉంటారని లేదు. ఉపయోగించే పద్ధతులలో పంథాచాలు అంటూ లేనివాళ్లు, ఉదారమైన దృష్టిలేనివాళ్లు అధికారంలోకి వచ్చారనుకోండి, అప్పుడు ఏమవుతుంది. అప్పుడు ఎంత అయినా ఉపద్రవం జరగవచ్చు. భరించలేని విరుకుశత్వం సంప్రాప్తం కాకపోవచ్చు, కాని ఏదో అల్లరి అంటూ చెయ్యడానికి మాత్రం అస్కారం ఏర్పడుతుంది.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో పంగతి ఇట్లా ఉంది. ఇక అభివృద్ధి చెందిన దేశాల చరిత్రలో యీ ఆర్థిక అభివృద్ధికీన్నీ, రాజకీయ ప్రజాస్వామ్యానికీన్నీ, అల్ప కాలిక ప్రాతిపదికను కొనసాగడానికి అవకాశం వున్న సంఘర్షణను తొలగిపెట్టగల పరిష్కార మార్గం ఏదన్నా గోచరిస్తుందేమో చూడవలసి ఉంది. పశ్చిమ జర్మనీ, జపానులు ఉన్నాయి. వాటి ఇటీవలి చరిత్ర ఆధారాలు "అద్భుత ప్రక్రియల"లో సంభవించి అయిపోయివుంది. ఇనిగాక ఫ్రాన్సు ఉంది. అక్కడ "ప్రణాళికాపద్ధతి అద్భుతం"గా కొనసాగింది. ఈ అద్భుతాలు ఇక్కడ మనకు ఉపయోగపడవు. ఆ దేశాలు అభివృద్ధి పథంలో ఎంతో ముందు సాగివున్న దేశాలు. బడుగు దేశాలకున్ను, వాటికున్ను పోలిక లేదు. పరిస్థితులు వేరు. బడుగు దేశాలకు ఆ దేశాలలో పాంతన కుదిర్చేందుకు వీలు లేదు. జపాన్, జర్మనీ, ఫ్రాన్సు మొదలైన దేశాలలో యుద్ధ కాలంలో ఫ్యాక్టరీలు, కర్మాగారాలు నాశనం అయిపోయి ఉండవచ్చు. కాని ఆ దేశాలలో పారిశ్రామిక నాగరికత అప్పటికే బాగా అభివృద్ధి చెంది వుంది. ఆ దేశాల నైపుణ్యం, సాంకేతిక ప్రభావం చెక్కు చెదరలేదు. అట్లానిల్చి ఉన్నాయి. కాగా, రష్యాను తీసుకు చూద్దాము అంటే, అది కూడా కుదరదు. ఇక్కడ ప్రజాస్వామ్య సమాజంలో ఆర్థికాభివృద్ధి సంగతి పరిశీలన చేయబడుతున్నది. గాని తదితరమైన దేశాల సంగతి చూడబడటం లేదు. రష్యాలో రాజకీయ ప్రజాస్వామ్యమూ లేదు. వ్యక్తిస్వేచ్ఛ లేదు. పార్టీకో, హాంగ్‌కాంగ్‌లవంటి దేశాలను ఉదాహరణగా తీసుకుందామన్నా కుదరదు. ఇవి ప్రత్యేకమైన అక్షరాలు గల దేశాలుకావచ్చు. అభివృద్ధిచెందుతున్నదేశాలయొక్కఅభివృద్ధితో సమానమైన దశలోనే యీ ప్రాంతాలు ఉన్నా వాటికి, వీనికి పోలిక కుదరదు. ఈ రెండు దేశాలలోను రాజకీయ ప్రజాస్వామ్యం గూడ వుంది. అయినా ఇక్కడ పోలిక కుదరదు.

ప్రపంచంలో అభివృద్ధి చెందివున్నదేశాల్లో కూడా అభివృద్ధి సాధిస్తున్న తొలి రోజుల్లో త్వరితగతిని ఆ అభివృద్ధి సాధించలేకపోయినాయి. అభివృద్ధి రేటుకూడా పెద్దగా చెప్పుకోతగినదిగా ఉండేది కాదు. అయితే ఆరోజుల్లో అది సరి పోయింది. ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆ రకం అభివృద్ధి రేటు చాలదు. ముఖ్యంగా జనాభా రద్దీ అధికంగా ఉన్న దేశాలలో ఆ రకం అభివృద్ధి రేటు అసలు పని చేయదు. సైమన్ కుజ్నెట్స్, డబ్ల్యు. డబ్ల్యు. రాస్టోవ్ మొదలైన "అభివృద్ధి ఆర్థిక వేత్తలు" ఇటీవల వ్రాసిన గ్రంథాలనేగాక, ఇంకా ఇతరమైన యదార్థ వృత్తాంతాల వలన కూడా ఇది ఇట్లా అని తెలుస్తుంది. ఇప్పుడు అభివృద్ధిచెందివున్న దేశాలు వున్నాయంటే, పూర్వం అభివృద్ధి చెందుతూ వున్న ప్రథమ దశలలో బహుకాల బాధలు పడ్డాయి. ఆర్థిక సంక్షోభాలకు గురియైనాయి. ఆ ఆర్థిక సంక్షోభాలు చక్రనేమి క్రమంలో వస్తూవుండేవి. ఒకప్పుడు వైభోగం, మరో అప్పుడు సంక్షోభంగా అభివృద్ధి కృషి కొనసాగుతూవుండేది. త్వరితగతిని ఆర్థికపరమైన అభివృద్ధిని సాధించటమే వారు తమ కార్యక్రమంగా నిర్ణయించుకొని ఉన్నట్లయితే, అప్పుడు ఆ దేశాలు కూడా ఆ పరిస్థితిని సహించి వుండగల్గివుండేవి కాదు. ఆ కాలంలో వారు అట్లా సహించారంటే, అందులో ఆశ్చర్యం లేదు. అప్పటికీ ఇప్పటికీ "అభివృద్ధి ఆర్థిక సిద్ధాంతాలు" పుట్టి లేదు. లక్ష్యాలు, సమూనాలు అంటూ పెట్టుకోవడంఅన్న పద్ధతి లేదు. జనంలో పెద్ద పెద్ద ఆశ పెరిగి అది తీరని పక్షంలో "తిరుగుబాటును" చేయడం అన్న ఆలోచనలు పుట్టలేదు. ఈ రోజుల్లో చివి అన్నీ "ఫ్యాషనులు". ఆ రోజుల్లో కాదు.

అదీగాక ఇప్పుడు అభివృద్ధి చెందివున్న దేశాలలో పయోజనపు వోటింగు పద్ధతిలో రాజకీయ ప్రజాస్వామ్యం అవలంబించేశాక, 'డబ్బు' వున్న మధ్య తరగతుల వర్గం పిర్రడి పోయింది. ఆ మధ్య తరగతి వర్గం మార్పును అంతగా వాంఛించనిదిగా తయారైంది. విక్టోరియన్ కాలానికి పరిపోయిన పాదువు, స్వంత కాళ్లమీద నిలబడటము, అనే గుణాలు అప్పుడు వారిలో అధికంగా ప్రదర్శితం అవుతూ వుండేవి. వారికి ధరలను సర్దుబాటు చేసుకుంటూ, ఆ ధరలతో ఆర్థిక వ్యవస్థ దిద్దుకొనడమే గాని, ప్రభుత్వం వచ్చి ఆర్థిక రంగంలో ప్రవేశించడమూ, పనిచేయడము మొదలైన పద్ధతులను ఆ కాలం ఎరుగదు. అభివృద్ధి చెందుతున్న ఇప్పటి వర్తమాన దేశాలకు పయోజనపు వోటింగు ప్రాతిపదికను రాజకీయ ప్రజాస్వామ్యంపై దేశాలలో వచ్చిన పద్ధతిలో రాలేదు. 100కి 90 మంది దారిద్ర్యంతో ఎండిపోతూ వున్న సందర్భంలో, పరిస్థితిలో వచ్చింది. అయితే ఈ దేశాలలో మధ్య తరగతి జనం లేరనికాదు. తక్కువ. రాజకీయాలలో నోర్పు అంతా యీ వర్గం చేతుల్లోనే వుంది. కాని వోట్లు దీర్చలేచోట్లోనే వున్నాయి. సిద్ధాంతరీత్యా రాజకీయ సంబంధమైన అధికారం కూడా ఆ బీదజనం చేతుల్లోనే వున్నదని అర్థం. ఇటువంటిపరిస్థితిలో యే ప్రభుత్వమున్నా యీ మహా సత్యాన్ని మరచి వ్యవహరించలేదు. అందుకు సాహసించి నిర్ణయం. ముఖ్యముగా ఆర్థిక విధానాల నిర్ణయంలో, కార్యక్రమాల అమలులో ఇది విధిగా గుర్తు ఉంచుకోవలసిన, సాటించవలసిన విషయం. ఇక్కడ ఇంకో విషయం కూడా వుంది. ఈ ప్రజలలో ఎవరు 'డార్విన్' గారి ఫ్యూరిటా నిజంలో మునిగిలేలుతున్న వారు కాదు. ఇక్కడ యీ వర్తమాన దేశాలలో, ప్రభుత్వం ప్రజలకు తండ్రివంటిది. తండ్రి బిడ్డలను సాకినట్లు, ఇక్కడ ప్రభుత్వం ప్రజలను సాకాలి.

సూర్యగోళం పరిశోధన

అమెరికా కొత్త రోదసీ నౌక ప్రయోగం వైఫల్యం

కేప్‌కెనడీ, ఆగస్టు 25: సూర్య గోళాన్ని గురించిన పరిశోధనం నిమిత్తం నేడిక్కడ ప్రయోగించబడిన రోదసీ పరిశోధనాగారం చేరవలసిన కక్ష్యలోకి వెళ్లడంలో విఫలమయింది.

కక్ష్యలో పరిభ్రమించే సూర్యగోళ పరిశోధనాగారం అని పిలువబడే 620 పౌన్ల బరువుగల ఈ రోదసీ నౌక 350 మైళ్ల ఎత్తున భూమి చుట్టూ పరిభ్రమించవలసి వున్నది.

ఈ రోదసీ నౌక ప్రయోగించబడిన 47 నిమిషాల అనంతరం రాకెట్ చివరిదశ క్రమంగా ప్రేలలేదని ప్రాథమిక సమాచారం వల్ల తెలిసినట్లు అధికారులు చెప్పారు.

ఈ రోదసీ నౌక కక్ష్యలోకి క్రమంగా వెళ్లడంలో విఫల మయిందని అది అసలు కక్ష్యలోకి వెళ్లినది, లేనిది ఇంకా తెలియనే లేదని వారు చెప్పారు.

సంజీవయ్య ఎన్నిక దావా

కొనసాగించాలనే ట్రిబ్యునల్ నిర్ణయం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24: తాము రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావడంలో శాసనసభా సభ్యత్వానికి రాజీనామా యివ్వడం వల్ల శాసన సభకు తమ ఎన్నిక చెల్లదంటూ వచ్చిన ఎన్నికల దరఖాస్తు పై విచారణను కొనసాగించనక్కర లేదని కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య తరపున చేసిన అభ్యర్థనను శ్రీ ఎ. శ్రీనివాసాచారి ఏక సభ్య ఎన్నికల ట్రిబ్యునల్ చేసు త్రోసివుచ్చింది.

కర్నూలు జిల్లాలోని కోడుమూరు నియోజక వర్గంలో జరిగిన ఎన్నికలో వోడిపోయిన అభ్యర్థి శ్రీ రాజరత్నరావు శ్రీ సంజీవయ్య పై ఎన్నిక దావా వేశారు.

ఈ విచారణ జరపడం రాజ్యాంగంలోని ఏ అధికరణకైనా విరుద్ధమా అనే విషయాన్ని గురించీ, శాసన సభ హక్కులలో జోక్యం చేసికొన్నట్లు కాగలదా అనే విషయాన్ని గురించీ న్యాయమూర్తి తమ తీర్పులో చర్చించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టానికి లోబడ ఎన్నికలవివాదాలను ట్రిబ్యునల్ విచారించాలని, ఈ చట్టం పొద్దులను దాటి ట్రిబ్యునల్ వ్యవహరించే వీలు లేదని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికలో నెగ్గిన వ్యక్తి (శ్రీ సంజీవయ్య) రాజీనామా యివ్వడంవల్ల విచారణను ముగించివేసే వీలు లేదని, నెగ్గిన సభ్యుడు రాజీనామా యిస్తే ఆయన పై వచ్చిన ఎన్నికం దరఖాస్తు రద్దయి పోయినట్లే అన్న విభాగం ప్రజా ప్రాతినిధ్య చట్టంలో లేదనీ న్యాయమూర్తి తీర్పులో చెప్పారు.

అసలు అలాంటి ప్రతిపాదన ఉండడానికి వీలు లేదంటూ, ఎన్నికల విచారణ ఆ నియోజక వర్గంలోని ప్రజలందరి లాభానికేగాని వాది, లేదా ప్రతివాదుల లాభాలకేగాదని అన్నారు. పార్టీకి అసక్తి ఏమీ లేక పోయినా విచారణ కొనసాగవలసిన అవసరం ఉండడానికి ప్రధాన కారణం ఏమంటే చట్టం 123 వ విభాగం ప్రకారం అవినీతిచర్యలను ఏ అభ్యర్థి పైననయినా ఋజువు చేస్తే అభ్యర్థిగా నిలబడే అర్హతను ఆయన కోల్పోవచ్చు లేదా ఆరేళ్ల వరకు వోటింగ్‌లో పాల్గొనడానికి అర్హతను కోల్పోవచ్చు అన్నారు.

ప్రస్తుతం ప్రతివాది రాజ్య సభకు ఎన్నిక కావడం వల్ల శాసన సభా సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. అయితే అవినీతి ఆరోపణలను ఎదుర్కొనకుండా ఉండేందుకు గాని, మరో ఉద్దేశంతో గాని ఎవరైనా తప్పుకునే సందర్భాలు ఉండవచ్చునని చట్టం అందుకు అనుమతించదని ఆయన అన్నారు.

ప్రస్తుత దావాలో గల మరో విషయాన్ని పేర్కొంటూ, ప్రతివాది ఎన్నికను రద్దు చేయమనడమే కాకుండా, తాను ఎన్నికైనట్లు ప్రకటించాలని కూడా దరఖాస్తుదారు కోరడని, నెగ్గిన అభ్యర్థి రాజీనామా యివ్వడం కారణంగా దరఖాస్తుదారుకు ఆ సౌకర్యం

(మిగతా 3 వ పేజీలో)

** దినఫలం **

నూతన వ్యవహారాలు: ఆగస్టు 27 శుక్రవారం రాత్రి 8—49 గంటలవరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. 28 శనివారం మంచిది.

ప్రయాణాలకు: ఆగస్టు 27 శుక్రవారం రాత్రి 8—49 గంటలవరకు తిథిమంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది కాదు (సిద్ధయోగం మంచిది). 28 శనివారం తిథి మంచిది. నక్షత్రం సామాన్యం (అమృత యోగం మంచిది కాదు) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

27-8-1965 శుక్రవారం

(శక సం 1887 భాద్రపద 5

మేషం

మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన కొన్ని వ్యవహారాలను వాయిదా వేయవలసి వస్తుంది. సంతానానికి సౌఖ్యం సంతోషాలు లభిస్తాయి. పుణ్యకార్యాలు చేస్తారు. భరణి నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

వృషభం

మీకు అంతగా యిష్టంలేకపోయినా, కొంతమంది మిత్రుల వ్యవహారాల్లో జోక్యం చేసికొనవలసిన అవసరం యేర్పడుతుంది. ఉద్యోగంలో కొంచెం కార్యభారం పెరిగినా మీ కృషిని అధికారులు గుర్తించగలరు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మృగశిరా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

భారీ యెత్తున చేసే వ్యాపారాల్లో మీ ఆలోచనలకు అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. వృత్తిలో కొన్ని అవకాశాలు ఆకర్షణీయంగా కనిపించినా, అవి కార్య రూపాన్ని ధరించడం కష్టం. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆర్ద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగాఉంటాయి. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలించవచ్చును. కుటుంబ సంతోషం లభిస్తుంది. పుష్యమీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో ఆదాయం పెరిగినా, దానికి తగినట్టుగా వ్యయం కూడా పెరగడంవలన మీరు అదనంగా సాధించినది యేమీ ఉండక పోవచ్చును. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. మిత్రులకు సహాయం చేస్తారు. పుబ్బ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

ఈ దినం కూడా అనుకూలంగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన లాభం వ్యవహారాలను కూడా వదలుకోవలసి వస్తుంది. ఉద్యోగంలో సాటివారితో బేదాభిప్రాయాలు వస్తాయి. చిత్తా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వృత్తి వ్యాపారాల్లో మీరు ఇదివరకుచేసిన ప్రయత్నాలు యిప్పుడు సానుకూలపడగల సూచనలు ఉన్నాయి. రాజకీయ వ్యవహారాల్లో నూతనోద్యమాలను ప్రారంభించి విజయాన్ని సాధించగలరు. అలంకార వస్తువులు కొంటారు. విశాఖా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

మీరు మొగమాటాలకు లొంగిపోయి మీకు అంతగా సంబంధంలేని వ్యవహారాల్లో చిక్కుకొనడంవలన మీ స్వంత వ్యవహారాలపై తగినంత శ్రద్ధ చూపలేని పరిస్థితి యేర్పడుతుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. అనూరాధానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

ధనుస్సు

వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో అనుకూల వార్తలను వింటారు. వృత్తిలో సాటి వారితో ఇదివరకు యేర్పడిన పోటీ తగ్గడం వలన మానసికంగా విశ్రాంతి లభిస్తుంది. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి కొంచెం శ్రమమీద ఫలిస్తుంది. పూర్వాషాఢా నక్షత్ర జాతకులకు మాత్రం అంత అనుకూలంగా ఉండదు.

మకరం

వృత్తి వ్యాపారాల్లో మీరు యెంత మంచిగా ప్రవర్తించినా అవి ఇతరులకు చెడుగానే కన్పిస్తుంది. వ్యాపారంలో మీ యెదుట పోగడుతూ చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ధనిష్టా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

ఏ వ్యవహారాన్నీ పూర్తిగా నెరవేరేవరకు నమ్మడానికి అవకాశంలేదు. కాబట్టి వృత్తి వ్యాపారాల్లో సామాన్యమైన ఫలితంతో సంతృప్తి పొందడం మంచిది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. శతభిషా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

మీనం

మీరు ఇదివరకు జరిగిన ఆర్థిక వ్యవహారాలవల్ల యిప్పుడు యిబ్బంది కలుగుతుంది. వ్యాపారంలో సాటివారితో పోట పెరగడంవలన మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. ఉద్యోగంలో ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది. రేవ

పాకిస్తాన్ దుండగులు కాశ్మీర్‌లో ఏమీ చేయలేక పనికిమాలిన పనులకు దిగుతున్నారు. 'వైన్' పెట్టి బస్సును పాడుచేశారు.

ఫతేసింగ్‌కు ప్రతిగా ఆత్మాహుతి

"అజాజ్" పత్రిక సంపాదకుని నిర్ణయం

పాట్నా, ఆగస్టు 26: అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ పంజాబీసుబాకై ప్రాణత్యాగం చేయాలనే తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే తాను ఆత్మాహుతి చేసుకొనగలనని స్థానిక దిన పత్రిక 'అజాజ్' సంపాదకుడు శ్రీ గురుప్రసాద్ ఉపక్ ప్రకటించారు.

ఒక లిఖితప్రకటనలో శ్రీ ఉపక్ యీ విషయం తెలియజేస్తూ, తన నిర్ణయం మార్చుకొనమని సంత్ ఫతేసింగ్‌ను కోరారు. సంత్ ఫతేసింగ్ నిర్ణయంవలన ప్రజలలో అలజడి చెలరేగగలదనీ, యీ నిర్ణయం పాకిస్తాన్ చైనాలకు సహాయకారి కాగలదని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆక్రమిత కాశ్మీర్ లో గందరగోళ పరిస్థితి

గ్రామాలనుంచి జనం తరలింపు

శ్రీనగర్, ఆగస్టు 26:

భారతీయ సైనిక దళాలు యుద్ధ విరమణ శ్రేణినిదాటి ఆవల కొత్తగా రెండు స్థావరాలను ఏర్పాటు చేసుకొనడంతో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో గందరగోళ పరిస్థితి ఏర్పడినట్లు ఇక్కడకు వార్తలు అందాయి.

యుద్ధ విరమణశ్రేణి ఆవల పాకిస్తాన్ వైపుగల చినారీ, ముజఫర్‌బాద్ ప్రాంతం నుంచి అసంఖ్యాకంగా గ్రామీణులను ఖాళీ చేయించే కార్యక్రమంలో పాకిస్తానీ అధికారులు తీవ్రంగా నిమగ్నులైవున్నట్లు వార్తలు తెలుపుతున్నవి.

పూంచ్‌లో పాకిస్తాన్ ఆక్రమిత భాగంలో గల పాలాందరి, బాఘ్, రావలకోట్ ప్రాంతాలనుంచి కూడా గ్రామాలను ఖాళీ చేయిస్తున్నట్లు వార్తలు వచ్చాయి.

21500 కోట్లతో నాల్గవ ప్రణాళిక

లోక్‌సభలో శాస్త్రి సమర్థన

దేశీయ, విదేశీయ వనరుల సేకరణ సాధ్యమని ప్రధాని నమ్మిక

న్యూఢిల్లీ, ఆగస్టు 26:

నాల్గవ ప్రణాళిక పెట్టుబడి 21,500 కోట్ల రూపాయలు వుండాలన్న విషయాన్ని ప్రధాని లాల్ బహాదూర్ శాస్త్రి సమర్థిస్తూ దానిని అమలు జరపడానికి దేశీయ, విదేశీ వనరులు సమకూరగలవన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంలో శ్రీ శాస్త్రి బోక్యం చేసుకుంటూ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మంతనాలు జరిపిన అనంతరం రాష్ట్రాలలో అవసరమైన వనరులు సేకరించడం సాధ్యమనే నిర్ణయానికి తాము వచ్చామన్నారు. కేంద్రం కూడా అవసరమైన నిధులను సేకరించే స్థితిలో వుండగల దన్నారు.

అయితే వనరుల పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ వుండాలని, అవసరమైన నిధులు సమకూరవని మనం కనుగొన్నట్లయితే, పరిస్థితిని పునఃపరిశీలించాలని ఆయన అన్నారు.

విదేశీ మారకద్రవ్యం పరిస్థితి గురించి ఆయన ప్రస్తావిస్తూ, దేశం చాలజాగ్రత్తగా వుండా లన్నారు. ప్రణాళికకు విదేశాల నుంచి ఎంత సహాయం అభ్యమవుతుందో తాను చెప్పలేనని, పరిస్థితి అంత నిరుత్సాహంగా లేదని, ఆశాజనకంగానే వుందని, అయితే తాను నిర్దిష్టంగా తన అభిప్రాయాలను చెప్పలేనని అన్నారు.

ఈ విషయాలను గురించి చర్చించి, నాల్గవ ప్రణాళికకు అవసరమైన వనరులు అభ్యమయేటట్టు చూడడానికై ఆర్థికమంత్రి త్వరలో ఐరోపాకు, మరికొన్ని దేశాలకు వెడతారని తెలిపారు.

ప్రణాళికలు ఎప్పుడైనా అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించే స్వేచ్ఛ కలదని, అయితే దాదాపు పార్లమెంటు ప్రణాళికావేశంలోనుదీనిని "మామూలు" చేయడం, అందులోను ప్రస్తుతస్థితిలో మంచి సంప్రదాయం కాదని ఆయన అన్నారు.

ఈ తీర్మానం శోచనీయమని తాను స్పష్టంగా పేర్కొనగల నన్నారు.

తనను (శ్రీ శాస్త్రిని) గురించి శ్రీ మసానీ చెప్పిన కొన్నిమాటలకు తాను కృతజ్ఞుడనని, తాము విభిన్న పార్టీలకువెంది, భేదాభిప్రాయాలు కలవారమని, ఇది తమ పరస్పర ద్వేషానికి దారితీయదని శ్రీ శాస్త్రి అన్నారు.

సుమారు 30 సంవత్సరాలు తామిరువురం కలసి పనిచేశామని, తమ పాత పరిచయం, మైత్రీ వర్ధిల్లాలని తాను భావిస్తున్నానని చెప్పారు.

మనం వెనుకబడకుండా వుండేందుకు దేశానికి పెద్దప్రణాళిక అవసరమని, దేశం యొక్క అవసరాలు చాల అధికమని, వాటిని నెరవేర్చాలని, వాస్తవానికి మనం ప్రణాళికలో రూపొందించిన లక్ష్యాలు అవసరాలకంటె చాల తక్కువ అని ఆయన చెప్పారు.

లోటుపాట్లను తొలగించేందుకు ప్రతి రాష్ట్రం, పార్లమెంటులోని ప్రతిసభ్యుడు కూడా ఏవేవో పనులు జరగాలని కోరుతున్నారని, దీనిదృష్ట్యా పెద్దప్రణాళిక రూపొందించవలసి వచ్చిందని, ఈవిధంగా మనం చేయనిచో మన ఆర్థిక వ్యవస్థ నిశ్చలంగా వుండిపోయి, చివరకు ప్రజలస్థితి దైన్యంగా తయారవుతుందని ఆయన వివరించారు.

పారిశ్రామికులు కూడా పెద్దప్రణాళికలు కోరుతారని, అయితే వారు ఎక్కువ విదేశీ సహాయంపై ఆధారపడగోరుతారని ఆయన చెప్పారు. ఈ విధాన్ని ప్రభుత్వం ఆమోదించవలదని, దీనికి బదులు స్వంత వనరులపైనే ఎక్కువగా ఆధారపడాలని అన్నారు.

సోషలిస్టు సమాజంలో ప్రభుత్వరంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వరంగంలోని పథకాలను గురించి ఒక్కమాటలో చెప్పాలంటే ఏవో కొన్ని సంస్థలుతప్ప ప్రభుత్వరంగం బాగా పనిచేస్తున్నదని తెలిపారు.

మొన్ననీమధ్య ఆర్థికమంత్రి ప్రభుత్వ సంస్థలలో వచ్చిన లాభాల లెక్కలు వెల్లడించారని, మరికొద్ది సంవత్సరాలలో ఇవి ప్రయివేటురంగంలో సంస్థలకంటే బాగా పనిచేయగలవనడంలో సందేహం లేదని శ్రీ శాస్త్రి చెప్పారు.

ప్రభుత్వరంగంలోని సంస్థల యాజమాన్యంలో కూడా పరిస్థితి బాగా మెరుగవడిందని, ఇంకా అభివృద్ధి జరగాలని, వీటిని సాధ్యమయినంతవరకు అన్నిప్రాంతాలకు విస్తరింపచేయాలని ఆయన చెప్పారు.

ప్రయివేటురంగం కూడా తన పాత్రను నిర్వహించవలసివున్నదని, నిర్ణీత లక్ష్యాల సాధనకు వీటికి సాధ్యమయినంతవరకు సహాయం చేయడానికి ప్రభుత్వం యత్నించగలదని అన్నారు.

పాకిస్తాన్ సాధించిన అభివృద్ధిని శ్రీ మసానీ ప్రశంసించారని, దానికి ఆయనపట్ల తనకు ద్వేషం లేదని, తాను భారత్‌ను ఇతర దేశాలతో పోల్చగోరనని శ్రీ శాస్త్రి అన్నారు.

అయితే కొంత ప్రచారం సాగినందున పాకిస్తాన్ సాధించిన అభివృద్ధి గురించి తాను కొంత చెప్పగోరుతున్నానని, చాలకాలం మందకొడిగా సాగిన తర్వాత 1950 ప్రాంతంలో మాత్రమే పాకిస్తాన్ ఆర్థికవ్యవస్థ వృద్ధి చెందడం ప్రారంభమైనదని, అదికూడా 1959—60 నుంచి సాలుకు 5 శాతం మాత్రం పెరుగుతున్నదని, వ్యవసాయాభివృద్ధి 1.3 శాతం మాత్రమేనని శ్రీ శాస్త్రి తెలిపారు. అయితే పాకిస్తాన్ ఇంతకంటే ఎక్కువ లెక్కలు చూపించి, అభివృద్ధి సాధించినట్లు చెప్పుకుంటున్న దన్నారు. తన అభిప్రాయాన్ని బలపరుస్తూ, ఆగస్టు 18 వ తేదీన "లండన్ టైమ్స్"లో పడిన వ్యాసాన్ని ఆయన ఉదహరించారు.

సమ్మె వాయిదా

(1 వ పేజీ తరువాయి)

సిద్ధపడిన కార్మికులకు సంఘం కృతజ్ఞత వ్యక్తం చేసింది.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి పనివారల యూనియన్ (ఐ.ఎన్.టి.యు.సి.) రామగుండం, అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ టి. ఎస్. అంజయ్య ఎం.ఎల్.ఏ. శ్రీ ఎం.ఎం. హాషిమ్ ఎం.ఎల్.ఏ., ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు, ఇతరులు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిని, కార్మికమంత్రి శ్రీ గురుమూర్తిని, విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షుడు శ్రీ జె.వి. నరసింగరావును నిన్న సాయంకాలము నేటి ఉదయం కలుసుకున్నారు.

వారి కోర్కెలను ముఖ్యమంత్రి ఓపికతో విన్నారు. ప్రధానమంత్రి "అంతర్జాతీయంగా ఉండమని ప్రత్యేకంగా చేసిన విజ్ఞప్తి దృష్ట్యా నమ్మను విరమించుకోమని ముఖ్యమంత్రి కోరారు. దేశం సమీపిస్తున్న సమస్యలతో ముఖ్యంగా కాశ్మీరు విషయంలో అత్యంత కష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నది అని ముఖ్యమంత్రి వారికి హితవు చెప్పారు. అంతేగాక వారి కోర్కెదేమైనప్పటికి, వాటిని సానుభూతితో పరిశీలించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి శ్రీ ఖుద్దూస్ బహిష్కరణ

విజయవాడ సిటీ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం

విజయవాడ, ఆగస్టు 26: విజయవాడ సిటీ కాంగ్రెస్ కార్యవర్గం నిన్న ఇక్కడ శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షతన సమావేశమై మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ జరుపుతున్న కాంగ్రెస్ వ్యతిరేక కార్యకలాపాలపై వచ్చిన ఆరోపణలను గురించి చర్చించారు. శ్రీ ఖుద్దూస్‌ను అయిదేండ్ల పాటు కాంగ్రెస్ పార్టీనుంచి బహిష్కరిస్తూ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.

కార్యవర్గ తీర్మానాన్ని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు పత్రికలకు విడుదల చేశారు. కమ్యూనిస్టుల యువజన సమాజ్య ఆహ్వాన సంఘం అధ్యక్షుడుగాను, ఇతరత్రాను శ్రీ ఖుద్దూస్ ప్రవర్తన కాంగ్రెస్ సంస్థ ప్రయోజనాలకు హానికరంగాను, అప్రతిష్టాకరంగాను వున్నదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ నుండి బహిష్కరింపబడిన శ్రీ ఖుద్దూస్ కాంగ్రెస్ ద్వారా తనకు సంక్రమించిన పురపాలక సంఘం సభ్యత్వానికి, అధ్యక్ష పదవికి రాజీనామా చేయవలసిన నైతిక బాధ్యత ఆయనపై కలదని ఆ తీర్మానంలో హెచ్చరించారు.

"పట్టణ కాంగ్రెస్ తీర్మానం చెల్లదు"

శ్రీ ఖుద్దూస్ ప్రకటన

విజయవాడ, ఆగస్టు 26 : సిటీకాంగ్రెస్ ప్రకటనపై శ్రీఖుద్దూస్ ఇలా తెలియజేస్తున్నారు.

"కాంగ్రెసునుంచి అయిదు సంవత్సరాల వరకూ నన్ను బహిష్కరించారనీ, కౌన్సిలర్ చైర్మెన్ పదవులకు నేనురాజీనామా చేయాలనీ పట్టణ కాంగ్రెసు నిర్ణయించినట్లు శ్రీ జి. ఎస్. రాజు చేసిన ప్రకటనగా పత్రికలలో వచ్చిన వార్త నన్ను ఆశ్చర్యచకితుడ్ని చేసింది. ఈ తీర్మానం అక్రమమైనది, చెల్లనిదు.

మునిసిపల్ కాంగ్రెసుపార్టీ కార్యదర్శి ఎ.పి.సి.సి.కి ఒక విజ్ఞప్తి పత్రం పంపారనీ, దానిపైన సత్వర విచారణ జరిపించి, తమ అభిప్రాయాలను తెలియజేయవలసిందని, ఎ.పి.సి.సి. కోరిందనీ, తెలియజేస్తూ శ్రీ జి.ఎస్.రాజు సంతకముతో, జులై 12వ తారీఖున నాకు లేఖ వచ్చింది. ఆ విజ్ఞప్తిపత్రం, లేఖల నకలును పంపవలసిందిగా కోరుతూ ఆనాడే జవాబు వ్రాయగా, ఆ రెండూ నా కింతవరకూ పంపలేదు. అంతేగాక ఆయన లేఖలోనే పేర్కొన్నట్లు, ఆయనను తమ అభిప్రాయాలు పంపవలసిందిగామాత్రమే ఎ.పి.సి.సి. కోరింది. కనుక పట్టణ కాంగ్రెసు తీర్మానం అక్రమమైనది. సంధానికి ఆ అర్హతలేదు".

"కాంగ్రెసు చైర్మెన్ ఆయన పార్టీ సాధించిన విజయాలపై అసూయతోను, తమ కాంగ్రెసు వ్యతిరేక కార్యకలాపాలను కప్పిపుచ్చుకోవటముకోసం శ్రీ రాజు ఈ ప్రకటనలు చేస్తున్నారు. ఈ విషయం స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నా ఆయన చూడలేకుండా ఉన్నారు.

రాష్ట్రపతి ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

వలసి ఉన్నది.

"వీరభోగ్య వసుంధరా"— భూమి వీరులకు అనుభవయోగ్యం. మన దేశ సరిహద్దులను, జమ్మూ, కాశ్మీర్ సరిహద్దులను పరిరక్షించి, విద్రోహుల ప్రవేశాన్ని నిరోధించి, విద్రోహ భావాలను స్థైతం చొరనీయకుండా చేయవలసిన బాధ్యత వీరులైన ప్రజానీకంపై ఉన్నది.

భారత్ ప్రజాసామ్య దేశం. మీరు పరిపాలితులు, ఎక్కడెక్కడ ఉన్నప్పటికీ, మన మందరం మన ప్రజలచేతనే, మనం ఎన్నుకొన్న వారిచేతనే పరిపాలింప బడుతున్నాము.

భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్నది. అందుచేత దేశంలోని అన్ని భాగాలు దేశ సౌభాగ్యంలో పాలు పంచుకొంటాయి. మన మత దృక్పథాలేమైనా, వాటన్నిటికి రక్షణ కల్పించడం జరుగుతుంది. ప్రజల మత హక్కులకు ఎట్టి భంగం కలుగబోదని భారత్ హామీ ఇస్తున్నది. దేశంలోని వివిధ భాషలకు రక్షణ కల్పించడం జరుగుతుందనీ, ఏదో ఒక భాషను తొలగించడం, లేక అన్ని భాషలను ఒక భాషగా చేయడం జరగబోదని కూడా భారతదేశం హామీ ఇస్తున్నది.

ఈ మార్గాలన్నిటిలో ప్రజాస్వామ్యం దేశంలోని అన్ని భాగాలకు లాభదాయకమైనది. అదేవిధంగా జమ్మూ కాశ్మీర్‌కు కూడా ప్రయోజనకరం కాగలదు. దూరదృష్టి గల వారు, ముందు చూపు కలవారు ప్రజాస్వామ్యం వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకో గలరు.

వీటన్నిటి దృష్ట్యా మన ప్రజలు, మన సైన్యం ఈ ఆదర్శాల పరిరక్షణకై పోరాడ వలసి ఉన్నది. పోరాడాలనే ఆతృత మనకు లేదు. గత 15 సంవత్సరాలుగా ఎన్నో ప్రేరణలు ఏర్పడినా పాకిస్తాన్ ముఖాముఖి పోరాటాన్ని మనం నివారించుకొంటూనే వచ్చాము. అయితే విపత్తు ఏర్పడినప్పుడు మనం ప్రమత్తులమై ఉండజాలము. మనం దృఢంగా నిలవి ఆ విపత్తు నెదుర్కొని దానిని అధిగమించడానికి యత్నించవలసి ఉన్నది. నేడు మనం ఆ పని చేయడానికే యత్నిస్తున్నాము.

జమ్మూ, కాశ్మీర్ ప్రజలకు మన సైన్యంలోని వారికి మహోజ్వలమైన మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకై జరుపుతున్న కృషి విజయవంతం కావాలని నా హృదయాంతర్లలను తెలుపుతున్నాను.

"ఇప్పుడు, ఇముందుకూడా మన సరిహద్దుల సమగ్రతను, స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనేటందుకు ఎదెంత శ్రమైనప్పటికీ, ఎన్ని త్యాగాలకైనా వోర్చి నిలబడ నిశ్చయించామన్నాము అని రక్షణమంత్రి శ్రీ చవాన్ ప్రకటించారు.

సైనికులకు ఆకాశవాణిద్వారా సందేశం ఇస్తూ అక్రమ ప్రవేశదారుల చేతలకు తగిన శాస్తిని వారనుభవించి తీరాలి.వాస్తవానికి వారికా శిక్ష అప్పుడే పడుతున్నది అని రక్షణ మంత్రి ఉద్ఘాటించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"యుద్ధ విరమణ రేఖను దాటివచ్చే దుండగీండ్రను మనం ఏరిపారేస్తాం. ఇంకా అవసరం అయితే అంతటితో ఆగముకూడా. ఆ విషయం మన నిశ్చయం ద్వారా రుజా చేశాం"

శ్రీ చవాన్ రాష్ట్రపతి డా.రాధాకృష్ణన్‌తో ఇక్కడకు వచ్చారు.

ఆయన ఇలా అన్నారు. "మనం శాంతిని కోరేవారితో శాంతినే కోరుతాము. బలప్రయోగంతో మనల్ని పలకరించేవాళ్లను అట్టి పద్ధతిలోనే "వెల్ల పెడతాము.

"ఎంతటి త్యాగమైనా చేసి ఎట్టి అవసరమైన చర్యయైనా తీసుకుని మనం మన సరిహద్దుల సమగ్రతను కాపాడతాము ఇదే యావద్భారతదేశమూ ఒక్కమాటగా నిశ్చయించి నేను సహోదరీ మీరు చెబుతున్నారు అని వారు సైనికులనుద్దేశించి చెప్పారు.

కంపెనీల చట్టం 2 వ సవరణ బిల్లు

— లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 26:

కంపెనీల చట్టం రెండవసవరణ బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది.

ఈ రెండవ సవరణబిల్లు కంపెనీల నిర్వహణలో అక్రమాలు లవకరవకలు జరుగకుండా అదుపు చేయగలందులకు వివియన్ బోస్ పరిశీలక సంఘంవారు, దస్తూరీ—శాస్త్రి సంఘంవారు చేసిన సిఫార్సులను చట్టరూపంలో పొందుపరచుతుంది.

ఈ బిల్లును లోక్‌సభ ఆమోదించడానికి ముందు ఒక సంయుక్త సంఘం నివేదించిన కొన్ని "మార్పు"లు ఇందులో చేరుడం జరిగింది.

మొత్తమ్మీద ఇందులో వాటికమైన లేదా పెద్దదైన మార్పులను అంగీకరించడానికి ఆర్థికమంత్రి ఎంతమాత్రమూ అంగీకరించలేదు. తొలిసారిగా ఈ బిల్లువలన ప్రభుత్వానికి కొన్ని సందర్భాలలో కంపెనీలను వాటి కాస్ట్ అకౌంట్‌లను ఆడిట్ చేయవీలవుతుంది.

శ్రీ పి.డి. హేమత్సింగ్‌కా (కాంగ్రెసు) ప్రతిపాదించిన సవరణ ఒకదాని వలన కంపెనీల డైరెక్టర్‌లకు వయః పరిమితిని, నిర్ధారించే అంశాన్ని తొలగింపజేసింది. ఈ బిల్లు కంపెనీ డైరెక్టర్‌లకు 75 సం.ల వయః పరిమితిని ఉంచింది.

మరొక సవరణ "బ్లాంక్ షేర్"ల ట్రాన్స్ఫర్‌కు సంబంధించినది. దీనిని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె.సి. పంత్ ప్రతిపాదించారు. మరికొన్ని సవరణలు శ్రీయుతులు పంత్, దండేకర్ (స్వతంత్రపార్టీ సభ్యుడు)లు తెచ్చినదికూడా ఆమోదింపబడ్డాయి.

ఈ బిల్లుపై చర్చకు సమాధానం ఇస్తూ శ్రీ కృష్ణమాచారి, 'సెలక్టు కమిటీ, యొక్క సమ్మతితోనే చాలా మార్పులను ప్రభుత్వం అంగీకరించిందని, అన్నారు.

"కాస్ట్ అకౌంటెంట్‌ల విషయంలో వెంటనే ఒకేసారి అన్ని పరిశ్రమలమీద ఒత్తిడి తేవడానికి వీలులేదు. అంతమంది కాస్ట్ అకౌంటెంట్‌లు లేరు. అందుచేత (సెలెక్టు కమిటీ) పరిశీలక సంఘం ఆమోదించిన పద్ధతియే రాజీ పద్ధతి. దీనిని కొంతకాలము అనుసరించుదాము"

"వయః పరిమితి విషయంలో సభకు 65 సం. లకు చేసే సవరణ ఇష్టం లేకపోతే 75లు గానే ఉంచుతాము. మంచివారు సన్యాసం పుచ్చుకోకుండా దేశానికి సేవ చేస్తామంటే మంచిదేనని" శ్రీ కృష్ణమాచారి సన్నారు.

పాక్ చౌకీల ఆక్రమణ

(1వ పేజీ తరువాయి)

వెల్లడించారు.

భారత భద్రతాదళాలు సాగిస్తున్న గాలింపు కార్యక్రమంవల్ల, జమ్ము కాశ్మీర్‌లోని వివిధ రంగాలవద్ద పాక్ అక్రమ ప్రవేశకులు దాగకొనే ఉంటున్నారనీ, గత ఇరవై నాలుగు గంటలలోనూ చెదురుమదురు సంఘర్షణలు తప్ప జరగలేదనీ ఆయన అన్నారు.

ఆగస్టు 23వ తారీఖున పూంచ్‌రంగంలో ఒక అక్రమది. ప్రవేశకుడ్ని భారత దళాలు పట్టుకున్నవనీ, పేలుడు మందు గనులను నాటుతున్న విషయం అతడు అంగీకరించాడని ఆయన చెప్పారు.

అదేరోజు అర్ధరాత్రి మెంధార్ రంగంలో భారత భద్రతాదళాలకు, కొందరు అక్రమ ప్రవేశకులకు సంఘర్షణ జరిగిందనీ, ఒక అక్రమణ ప్రవేశకుడ్ని పట్టుకున్నారనీ, కొన్ని ఆయుధాలు, కొంత మందుగుండు సామగ్రి స్వాధీనమైందని ఆయన వెల్లడించారు.

పారు విరమణ రేఖగుండా చాలా రంగాలలో కాల్పులు కొనసాగినవన్నారు.

ఆగస్టు 25వ తేదీన తిత్వాల్ రంగంలో భారీ మర ఫిరంగులతో పాక్ దళాలు కాల్పులు జరపగా, భారతదళాలు, ఎదురు కాల్పులు జరిపి వారిని అరికట్టినవని అధికార ప్రతినిధి చెప్పారు.

పూంచ్‌రంగంలో పాక్ దళాలు పారు విరమణరేఖవతలనుండి ప్రయోగించిన రెండు గుండ్లు, భారత్‌వైపునున్న ఒక ఇంటిపై పచ్చినడగా, ఆ ఇల్లు ధ్వంసమైందనీ, ఒక పౌరుడు మరణించాడనీ ఆయన అన్నారు.

వాణిజ్య పారిశ్రామిక మండలి మద్దతు

ప్రభుత్వానికి కిర్లోస్కర్ హామీ

కోయంబత్తూరు, ఆగస్టు 25: పాకిస్తాన్ చర్యలవలన ఏర్పడిన క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తీసుకొనే ఎట్టి చర్యలనైనా తాము తమ మండలి హృదయపూర్వకంగా బలపర్చగలదని, అఖిలభారత పారిశ్రామిక వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎల్. కిర్లోస్కర్ ప్రకటించారు.

శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి

హైదరాబాద్ మేయర్ కాగల అవకాశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26 : హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్‌గా శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, డిప్యూటీ మేయర్‌గా శ్రీ రహమాన్ అలీ ఎన్నుకోబడగలరనీ, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కూడా ఈ మేరకు, సూచించారనీ, ఇక్కడ నిన్న నీయ వర్గాలద్వారా తెలియవస్తున్నది.

ఎల్లుండి ఉదయం జరుగనున్న మునిసిపల్ కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో మేయర్, ఉప మేయర్‌ల ఎన్నిక జరుగుతుంది.

శ్రీయుతులు ఎస్. యూడగిరి, రామారావుడోకే, జగ్‌జీవన్‌పెద్దాడ్ గార్ల పేర్లు కూడా ఈ సందర్భంలో వినవస్తున్నవి.

—:o:—

హైదరాబాద్, ఆగస్టు 25 : శ్రీకాకుళం బిల్లారాని పార్వతీపురం మునిసిపాలిటీ రాష్ట్ర ఏర్పడ నుంచి కంపోస్టు పథకం క్రింద, ట్రాక్టర్ కొనుక్కునే నిమిత్తం 22 వేల రూపాయిలు అప్పుడు కోరనది.

"ఆజాద్ కాశ్మీర్" మాజీ అధ్యక్షునిపై అవినీతి నేరాల విచారణ

రావల్పిండి, ఆగస్టు 26 : "ఆజాద్ కాశ్మీర్" మాజీ అధ్యక్షుడు కె.హెచ్. కుర్షిదీపై అధికార దుర్వినియోగం, అవినీతి క్రింద పక్షపాతం మొదలుగాగల నేరాలపై ప్రత్యేక న్యాయస్థానంవిచారిస్తుందని అధికార ప్రకటన వెలువడినది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్

నోటిఫికేషన్

ఇంజన్ డ్రైవర్స్ ఎగ్జామినేషన్స్

ఇంజన్ డ్రైవర్స్ వగైరాలకు దరకాస్తులు అందుకొనుటకు నిర్ణయించబడిన గడువు తేది 23—8—1965 ని ఇప్పుడు 5-9-1965 వరకు పొడిగించబడినది. గడువు తేది 5—9—1965 తర్వాత దరకాస్తులను ఈకార్యాలయములో తీసుకొనబడవు

డైరెక్టర్,

టెక్నికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్.

ఆఫ్ఘన్ స్నో

అందమునకు సాధనములు

ఇ. ఎస్. పటన్‌వాలా - బొంబాయి - 11.

ఆహా, ఎంత మెత్తని తువ్వాలు!

క్షణంలో నీటిని పీల్చగల మెత్తని తువ్వాలు ఉంటే స్నానము తరువాత ఎంతో సుఖముగా ఉంటుంది. బోంబే డైయింగ్ వారి తువ్వాళ్లు అందమునకు, మెత్తదనమునకు పేరుగాంచినవి. ఇవి వివిధ రకములలో ఉన్నాయి. సాదా తువ్వాళ్లు, డిజైనులు ప్రింటుచేయబడిన తువ్వాళ్లు, రెండువైపులా డిజైనులు నేయబడిన జక్కార్డ్ తువ్వాళ్లు మొదలైన మనోహరమైన రకములు వివిధరంగులలో పూర్తి సైజులలోనూ ఇతర సైజులలోనూ దొరుకుతాయి. స్నానాలగదిలో గోడసీపరి వాడే తువ్వాళ్లు ఉన్నాయి. నేడే బోంబే డైయింగ్ స్టాకిస్టు వద్ద చూడండి.

బోంబే డైయింగ్ గుర్తుగల నాణ్యతకు సరిహద్దు లేదు. సర్వోత్తమ శేషనుకు సుప్రసిద్ధమైనవి!

డిస్ట్రిబ్యూటర్లు:
మెస్సర్స్ కిషన్‌చంద్ చెల్లారాం
(ఇండియా) ప్రైవేట్ లి., 3/4 గోడౌన్ స్ట్రీట్, మద్రాసు-1

బోంబే డైయింగ్

[WT BD 3789]

భుట్టోవాదం

న్యూఢిల్లీ పరిశీలకుల వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 25: కాశ్మీరులో ఇటీవలి పరిణామాలపై తమ అభిప్రాయం వెల్లడించడానికి సమితి పరిశీలకులకు తగినంత ఆధారం లేదని గతవారం పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో చేసిన ప్రకటనను పరిశీలిస్తే సమితి అభిప్రాయాలు పాకిస్తాన్‌కు స్థారితేరకంగా ఉండగలవనే భావంతోనే యిటీ ఆయన ప్రకటన చేసినట్లు పరిశీలకులు వ్యాఖ్యానించారు. కాల్పుల విరమణ రేఖను అధిగమించి అక్రమణదారులను పాకిస్తాన్ భారత భూభాగంలోకి పంపిందనే అభిప్రాయం యిప్పటికీ ప్రపంచ దేశాలలో కలిగింది. ఈ అతిక్రమణదారులు వెనుకకు రావటానికి అవకాశమేగాక యిప్పుడు జరిగిన సంఘటనలపై వివరణ జరపటం కూడా సమితికి ప్రధాన కర్తవ్యం.

కాల్పుల విరమణ రేఖకు యిరు వైపుల గల ప్రజలను విడివిడిగా గుర్తు పట్టడం కష్టసాధ్యమని వాళ్ళను వేరు చేయటం అసాధ్యమని పాకిస్తాన్ లేవదీస్తున్న కొత్త వాదన పట్ల కూడ పరిశీలకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

పాకిస్తాన్ కూడ పిల్గొన్న భద్రతా సమితి తీర్మాన వలనే యీ కాల్పుల విరమణ రేఖ యిదివరకు అమలు లోనికి వచ్చింది. యిప్పుడు పాకిస్తాన్ చేస్తున్న వాదన దానికి వ్యతిరేక తీరులో సాగుతున్నది.

కాశ్మీరు ఒక వివాదాంశమైన భూభాగం కాదనీ, అది కేవలం పాకిస్తాన్‌కు చెందినదే నని శ్రీ భుట్టో చేస్తున్న వాదన ఒక కొత్త కాకియపుటెత్తుగా పరిశీలకులు భావిస్తున్నారు.

దానివలన పాకిస్తాన్ అసలు రూపం బయట పడుతున్నదని స్వయం నిర్ణయాధికారం ఉందనే వాదన కేవలం బూటకమని తేలిపోయిందని పరిశీలకుల అభిప్రాయం.

ఆక్రమిత కాశ్మీర్లో ఘాటైన సేన: లోక్‌సభలో హర్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 26 : భారతీయ భద్రతాదళాలు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోనికి ప్రవేశించినవని లోక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ చేసిన ప్రకటనపట్ల ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ మధులిమాయే నిన్న లోక్‌సభలో తన హర్షాన్ని వెలిబుచ్చారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చజరిగిన సందర్భంలో శ్రీ మధులిమాయే మాట్లాడుతూ, దేశంలో అపారపరిస్థితి మెరుగువరచకపోయినట్లయితే దేశరక్షణను పటిష్టం చేయడం కష్టమని ఆయన అన్నారు. అపార భాగమంత్రి శ్రీ మజ్బాహ్మణ్యం అధికోల్పత్తిని గురించి మాట్లాడుతూండగా, కొరత కనపడగడం ఆశ్చర్యకరంగా వుందని ఆయన పేర్కొన్నారు.

డి. ఎం. కె. సభ్యుడు శ్రీ కె. మనోహరన్ ప్రసంగిస్తూ, భాషాసమస్య విషయంలో ప్రధానమంత్రి దక్షిణాదివారికి అన్యాయం చేయబోరని తాను ఆశిస్తున్నా నన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అబ్దుల్‌ఘనీ మాట్లాడుతూ, దేశభద్రతకు దురాక్రమణ ప్రమాదం ఎదురైన ఈ సమయంలో, ప్రభుత్వాన్ని సమర్థించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని చెప్పారు.

అవిశ్వాస తీర్మానం ఎట్టి ప్రయోజనం లేనిదని, ఒక లక్ష్యం అంటూ దానికి లేదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. కె. భట్టాచార్య విమర్శించారు.

మన సేనలు కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖను దాటివెళ్ళాయన్న ప్రకటనపై ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి ప్రభుత్వాన్ని అభినందించారు.

భారత ప్రభుత్వం గత 18 సంవత్సరాలలో ఈనాటికి ఖచ్చితమైన నిర్ణయమంటూ ఒకదానిని తీసుకొనగలిగినదని, ఇలాంటి నిర్ణయాల విషయంలో ప్రభుత్వానికి ప్రజలమద్దతు ఎప్పుడూ వుండగలదని ఆయన తెలిపారు.

1947 లో జరిగిన దురాగతాల ఫలితాలను పమ్ముచేసేవరకు మనం పోరును నిలిపరాదని ఆయన పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు.

'నవనీతం'
తెలుగు: డైజస్టు, విజయనగరం 1
సెప్టెంబరు సంచిక
1 వ తేదీకి వెలువడుతుంది
ఇందులో తీరని కోరిక (మొసాసా), చారు వాకుని చరిత్ర (అచ్చా), తోలుబొమ్మలాటల పుట్టు పూర్వోత్తరాలు, ఎన్నో కోటలు,కార్టూన్లు.
ఏజంట్లు లేనిచోట్ల సమర్థులైన ఏజంట్లు వెంటనే కావలెను.

ముఖ్య ప్రకటన

1965 మోటారుకార్పు (డిస్ట్రిబ్యూషన్ & సేల్) కంట్రోల్ (రెండవ సవరణ) ఆర్డరు, మరియు 1965 కమర్షియల్ వెహికల్స్ (డిస్ట్రిబ్యూషన్&సేల్) కంట్రోల్ (రెండ సవరణ) ఆర్డరు ప్రకారము ప్రస్తుతపు బ్యాంకు గ్యారంటీకు బదులుగా పోస్టు ఆఫీసు సేవింగ్స్ బ్యాంకు సెక్యూరిటీ డిపాజిట్ అకౌంట్సు పంపుకొనుట.
బ్యాంక్ గ్యారంటీలో ఫియట్ కారుకై మూడ్డ రిజిస్టరైయున్న వ్యక్తులు, లేక ఫరములు పైన తెలిపిన భారత ప్రభుత్వ నిబంధన ప్రకారము సదురుకొనవలసినదిగా పోస్టు ద్వారా మాచే యిదివరకే తెలుపబడియున్నారు.
వారు పోస్టు ఆఫీసులో డిపాజిటు యేర్పాటుచేసి, సదరు పాస్‌బుక్కు మాకు 28 ఆగస్టు 1965 లేదీకి ముందు చేరునట్లు పంపవలసినదిగా కోరబడియున్నారు. పైన తెలిపిన నిర్ణీత గడువులేదీలోగా పాస్‌బుక్కులు మాకు చేరకున్నయెడల, రిజిస్ట్రేషన్ రద్దుచేయవలసియుండును.

టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేటు లిమిటెడ్,
మధురై—తిరుచి—తిరునల్వేలి—పుదుక్కోట్టై—సేలం—కోయంబత్తూరు—తిరువేంద్రం.
సబ్‌డీలర్లు : పి. ఎస్. కృష్ణఅయ్యర్&సన్సు ప్రైవేట్ లిమిటెడ్, తిరుచూరు.
పి. సి. ఆటోమొబైల్స్ లిమిటెడ్, కాలికట్, ది. క్విలన్ ఆటో మొబైల్స్, క్విలన్.
మనోరంజన్ గంగూలి & సన్సు ప్రైవేట్ లిమిటెడ్, పాండిచ్చేరి.

సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ : మద్రాస్—బెంగుళూరు.
సబ్‌డీలర్లు : గారపాటి గారేజి, విజయవాడ; డి. ఎస్. ఆటోమొబైల్స్, నెల్లూరు; ది మోటారు సేల్సు కంపెనీ, అనంతపూరు; టి. ఎస్. రఘువాధరెడ్డి, కడప; ది మోటారు సేల్సు కంపెనీ, కర్నూలు; అప్‌టిట్స్ ఆటోమొబైల్స్, ఒర్లారి; పి. వి. పాయ్ & కంపెనీ, మంగుళూరు; అశోక్ ఆటోమొబైల్స్, కాకినాడ.



పాక్ మూకల నిర్మూలన మన ప్రథమ కర్తవ్యం

—లోక్‌సభలో కృష్ణమీనన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 25—కాశ్మీర్‌పై పాకిస్తాన్ దండయాత్ర జరిపిందనీ, చొచ్చుకు వచ్చినవారిని తుది ఘట్టించడంగాని, నిర్బంధించటంగానీ చేయటమే మన ప్రథమ కర్తవ్యమనీ మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు లోక్ సభలో చెప్పారు.

కాశ్మీర్‌లో జరుగుతున్నది మామూలు పద్ధతి యుద్ధంకాదు గనుక, పాక్ మూకలను బందీలుగా పట్టుకోమని చెప్పటం పద్ధతి కాదనీ, కనిపించగానే కాల్చి చంపాలనీ, శ్రీ మీనన్ అన్నారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ మీనన్ పై విధంగాచెప్పారు. విదేశాలనుంచి ప్రమాదం ఏర్పడుతున్న ప్రస్తుత తరుణంలో, అన్ని పక్షాలూ ప్రభుత్వానికి అండగా నిలవాలనీ, ప్రభుత్వం పట్ల అవిశ్వాసం ప్రకటించటానికి అవకాశం లేదనీ ఆయన అన్నారు.

తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ మసానియ ప్రస్తుత తరుణంలో తీర్మానాన్ని తీసుకు రాలసి వచ్చిందుకు విచారాన్ని వెల్లడించారనీ, పార్టీ ప్రయోజనాలకన్న తమ స్వంత ఆలోచనలకే ప్రాముఖ్యత నిచ్చి, ఆయన తీర్మానాన్ని వోటింగుకు పెట్టాలని ఒత్తిడి చేయటమే అభిస్తున్నాడనీ, శ్రీ మీనన్ అన్నారు.

చర్చను 'కోల తీర్మానంపై' చర్చగా పరిగణించాలనీ, వోటింగుకు పెట్టేప్పుడు తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేసినవారు దేశం పట్ల తమకున్న ధర్మాన్నినెరవేర్చిన వారవుతారనీ ఆయన అన్నారు.

కాశ్మీర్ పోరు విరమణ రేఖకు ఇరు వైపులా అయిదువందల గజాల వెడల్పుగల ప్రాంతంలోకి ఉభయ దేశాలూ తమ దళాలను పంపటానికి వీలులేదనీ, అయితే ఈ ప్రాంతంలోకి పాకిస్తాన్ తన దళాలను పంపని పక్షంగాని, పంపక్షరంగాని, 'లేజగాని' కెడ శ్రీ మీనన్ అన్నారు.

రక్షణ మంత్రి అంగీకరించక పోవచ్చునుగాని "దుర్మార్గపు ఆశలు, సమితి పరిశీలక సంఘం వివిధ సాంకేతిక కారణాలవల్ల, ఈ విషయాన్ని దాటిపెట్టింది"వి అన్నారాయన.

"ఈ పద్నెనిమిది సంవత్సరాల కాలంలోనూ కాశ్మీర్ మహారాజా సార్వభౌమాధికారం క్రింద వున్న భూభాగంలోని ఏ ప్రాంతాన్ని మనం వదులు కోలేదు. కాశ్మీర్ యావత్తు భారత్‌లో అంతర్భాగమేనని, కాశ్మీర్‌పై జరిగిన దండయాత్ర భారత్‌పై దండయాత్రగానే భావించబడుతుందని మనం స్పష్టం చేశాము" అని శ్రీ మీనన్ ఉద్ఘాటించారు.

"పాకిస్తాన్ తాను ఆక్రమించుకున్న భూభాగాలను ఖాళీ చేయాలని మనం ఎల్లప్పుడు కోరాము."

సమితి సంఘం తన పోలింగ్‌లో, జమ్ము, కాశ్మీర్ భద్రతా బాధ్యత, భారత్‌దేనని అంగీకరించినదనీ, జమ్ము కాశ్మీర్ ప్రభుత్వ సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించమని అంగీకరించిందని శ్రీ మీనన్ చెప్పారు. 'ఆజాద్ కాశ్మీర్'ను గుర్తించమనీ, అన్యాయంగా ఆక్రమించుకున్న ఉత్తర ప్రాంతాలను పాకిస్తాన్ ఖాళీ చేయవలసి వుంటుందనీ, 'ఆజాద్ కాశ్మీర్' దళాలను రద్దు చేయాలనీ సంఘం చెప్పివదన్నారు. పాకిస్తాన్ తన స్థావరాలను మప్రపలిష్టీకరం చేయటంగాని, ఆక్రమిత ప్రాంతాలను సంఘటితం చేయటంగాని జరపరాదని వారన్నారు.

"పాకిస్తాన్ ఉత్తర ప్రాంతాలనుంచి తొలగకపోవటమే కాక, జమ్ము—కాశ్మీర్ భూభాగంనుంచి చిత్రాల్‌ను విలిచిసి, అమెరికన్ స్థావరాలకు ఆ ప్రాంతాన్ని మప్పగించింది. ఆ తర్వాత కొన్ని భాగాలను చైనాకు మప్పగించింది:" అన్నారాయన.

"పద్నెనిమిది సంవత్సరాల క్రితం పాకిస్తాన్ భారత్‌పై దాడి జరిపినప్పుడు కూడా, అక్రమణలనీ, చొచ్చుకురావటమనీ చెప్పటం జరిగింది. అప్పటిలాగానే యిప్పుడు గూడా పాకిస్తాన్ భారత్ అక్రమణకు ప్రయత్నిస్తున్నది." అని శ్రీ మీనన్ చెప్పారు. నిజాయితీ పరులైన వారుగా ఈ సమస్యల్ జోక్యం చేసుకుంటున్నవారు అన్ని వేళల నిజాయితీగా వ్యవహరించటంలేదనీ, వారి జోక్యాన్ని ఈ దృష్టితోనే పరిశీలించవలసి వుంటుందని ఆయన హెచ్చరించారు.

సమితి అత్యవసర దళాన్ని తీసుకొచ్చి, సమస్యను అంతర్జాతీయం చేసే ప్రయత్నాలను, భారత్ గతంలో నిరోధించిన విషయాన్ని శ్రీ మీనన్ ఈ సందర్భంలో గుర్తు చేశారు. నిబంధ విధానాన్ని వదులు కోవాలన్న సూచనను తిరస్కరిస్తూ, పాకిస్తాన్ దురాక్రమణను పశ్చిమ రాజ్యాలు సమర్థిస్తూన్నప్పుడు, భారత్‌కు వ్యతిరేకంగా సమితి తీర్మానం చేయకుండా నిబంధ విధానమే అడ్డు పడ్డదని శ్రీ మీనన్ అన్నారు.

"దురాక్రమణను వ్యతిరేకించే దేశాలు ముందుకు వచ్చి, భారత్‌పై ప్రస్తుతం జరిగిన దురాక్రమణను ఖండించవలసిన సమయం ఆసన్నమైంది"అన్నారాయన.

కాశ్మీర్ విషయంలో ఇతరుల ప్రచారానికి మనం మసకు తెలియకుండా బలైనామని శ్రీ మీనన్ అన్నారు. కాశ్మీర్‌లోని ప్రజలందరూ పాలకులకు అండగాలేరన్న ప్రచారానికి సాధనాలు కావలదనీ, దుండగుల నిరోధంలో కాశ్మీర్ ప్రజలు 'ప్రముఖ పాత్ర' నిర్వహించారనీ, ఆయన అన్నారు. 1947 లో కూడా మొదటి రోజుల్లో కాశ్మీర్‌లోని ప్రజానీకం అసేమ త్యాగాలు చేశారనీ, అతర్వాత సాయుధ దళాలు పోరుగతిని మార్చివేసినవనీ శ్రీ మీనన్ చెప్పారు.

పోరు విరమణ రేఖ ఉల్లంఘనం విషయమై జనరల్ నిమ్మో నివేదికను వెంటనే ప్రచురించాలని, సమితి ప్రధాన కార్యదర్శినిభారత్ కోరాలని శ్రీ మీనన్ సూచించారు. "ఈ నివేదిక మనకు వ్యతిరేకంగా ఉంటే అది ఏవాడో ప్రచురితమై, ఉండేదే" అన్నారాయన.

పరిశీలకుల నియామకానికి భద్రతా మండలి అధికారం ఇచ్చింది గనుక నివేదిక సమితికి తప్ప మరెవరికీ సంబంధించినదాదు అని ఆయన అన్నారు.

కాల్పబంధి భారత్ పంపాన్న ప్రతిపాదనను గురించి వచ్చిన పత్రికల వార్తలను ప్రస్తావిస్తూ, సదర్భ నిర్వహం గా [illegible] తెల్పిపెట్టు. కోవటం [illegible] రు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Radha Krishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3. Editor: S Sambhu Prasad Phone: Vijayawada 2667, 2660.